నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం నవంబర్ 30, 2024

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో కొన సాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గదితో పాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్‌లెట్లను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్‌వెల్‌తో పాటు పైప్‌లైన్ వేయించడం జరిగిందని, ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరింటెంట్ డాక్టర్ కిషోర్‌కుమార్, ఆర్ఎంఓలు మురళి, శ్రీనివాస్, శశి, డిఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిమ ఆస్పత్రిలో అంకోఫార్మపై సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధి ఆరెపల్లి సమీపంలోని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటింగ్ క్లినికల్ ఫార్మసీ ఇన్ ఆంకాలజీ అనే అంశంపై ఆంకోఫార్మా అనే సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ అవినాష్ తిప్పని మాట్లాడుతూ క్యాన్సర్ విభాగంలో క్లినికల్ ఫార్మసిస్టుల కీలకపాత్ర, ప్రత్యేక బాధ్యతలు ముఖ్యంగా మందుల చికిత్స నిర్వహణ, మల్టీ డిసిప్లినరీ విధానం ద్వారా అంకాలజీ రోగుల సంరక్షణ మెరుగుపరచడం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ రాహుల్ నారాయణ మాట్లాడుతూ అంకోఫార్మా అనేది చికిత్స ఫలితాలు, రోగి భద్రత అంకాలజీ సంరక్షణలో మొత్తం సంతృప్తిని మెరుగుపరచడాన్ని లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. అవేనిడ ఇన్నోవేషన్స్ సీఈవో డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఈ సదస్సు నాలెడ్జ్ షేరింగ్,క్లినికల్ ప్రాక్టీస్‌ను అభివృద్ధి చేయడానికి రూపొందించబడిందని తెలిపారు. డాక్టర్ బ్రాహ్మణి మాట్లాడుతూ ఈ సదస్సు వైద్యులు, క్లినికల్ ఫార్మాసిస్టుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్ తాళ్ల వరుణ్, వైష్ణవి డాక్టర్ బాల మురళీమోహన్ బైలీ మీకర్, సారా అండర్సన్ డాక్టర్ షకల సోమయాజి డాక్టర్ బ్రహ్మాజీ, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా-యూఎస్ఏ, అవేనియ ఇన్నోవేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



కెనరా బ్యాంక్ సేవలు ప్రారంభం

బ్యాంకు సేవలు సద్వియోగపరుచుకోవాలి

అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ కెఎస్ మాధవి

నవతెలంగాణ-వర్ధన్నపేట

పట్టణంలోని వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై బస్టాండ్ ఎదురుగా నూతనంగా కెనరా బ్యాంకును ప్రారంభించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్బిఐ ఎదురుగా కెనరా బ్యాంకును గృహ యజమాని వడ్లకొండ రవీందర్‌లత దంపతులతో పాటు బ్యాంకు మేనేజర్ సుధీర్ అధికారులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంకు వరంగల్ అసిస్టెంట్ రీజనల్ మేనేజర్ కెఎస్ మాధవి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కెనరా బ్యాంక్ పరిధిలో 49వ నూతన బ్రాంచ్‌ను వర్ధన్నపేటలో ప్రారంభించామని, బ్యాంకు సేవలను పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకులో అన్ని రకాల ఖాతాలతో పాటు అన్ని రుణాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఖాతాదారులకు బ్రాంచ్‌లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నవీన్ సాయిప్రభల, సందీప్, సలీం పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు 'సిద్ధార్థ' ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు సిద్దార్థ హైస్కూల్ చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలిపారు. లక్నెపల్లిలోని శివాని హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సిద్ధార్థ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని వెల్దండి శ్రీజ 'సహజ వ్యవసాయం' అనే అంశంపై జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ముద్దునూరి మానస 'సహజ వనరులు ఉపయోగంపై' అనే అంశంపై ద్వితీయ బహుమతి సాధించగా, దామెర విశత్, రవాణా సౌకర్యాలు అనే అంశంపై జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతిని, పతంగి శశాంక్ సీనియర్ విభాగంలో తృతీయ బహుమతిని సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, అండెం కర్ణాకర్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వల్ల వేణు, మేడి రమేష్ గౌడ్ గైడ్ టీచర్లు దామర గణేష్, మేకలవిష్ణు. నవీన్, పరమేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ప్రదర్శనకు 'విద్యాభారతి'

నవతెలంగాణ-సంగెం

ఈ నెల 26,27,28వ తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మానక్ సైన్స్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో మండల కేంద్రంలోని విద్యా భారతి హై స్కూల్‌కు చెందిన ఎనబోతుల సాయితేజ ఈజీ ఫ్లవింగ్ విత్ వీల్ ఇన్ అగ్రికల్చర్ అనే ఎగ్జిబిట్‌ను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సాయి తేజను గురువారం ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ ఎస్ మధులిత, ప్రిన్సిపాల్ పోషాల మధు, డైరెక్టర్ చందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీని సందర్శించిన కేంద్ర బృందం

నవతెలంగాణ-వర్ధన్నపేట

కేంద్ర బృందం శుక్రవారం వర్ధన్నపేట మున్సిపాలిటిలో పర్యటించింది. ఈ సందర్భంగా కేంద్రం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు, పనుల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అమృత్ 2.0 నుండి చేసే పనులలో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆయుష్మాన్ భారత్ గురించి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మున్సిపల్ కమీషనర్ ఇ. సుధీర్‌కుమార్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోతు అరుణ, హాస్పిటల్ సుపరిడెంట్, మెప్మా ఏడిఎంసి వహిదా, మున్సిపల్ అధికారులు, రిసోర్స్‌పర్సన్‌లు పాల్గొన్నారు.



పంటల సాగుపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాల నాల్గవ, ఐదో తరగతి విద్యార్థులను శుక్రవారం ఉపాధ్యాయ బందం క్షేత్ర పరిశీలనకు తీసుకువెళ్లారు. ఈ పరిశీలనలో భాగంగా కూరగాయల పంటలు, పామాయిల్ తోట, మొక్క జొన్న, పసుపు పంట, కంది పంటలను పరిశీ లించారు. అనంతరం వ్యవసాయ పంటల సాగు, వ్యవ సాయ ఉత్పత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రిప్ సిస్టం, మల్చింగ్ విధానం, శాస్త్రీయ వ్యవ సాయ పద్ధతులను గురించి విద్యార్థులకు విపు లంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, ఉపాధ్యా యులు లలితాదేవి, సుభాషిణి, మహంకాళి రామస్వామి, నవీన్, కిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.



పేదల సమస్యలకు ఎర్ర జెండానే పరిష్కారం

వరంగల్ జిల్లా సీపీఐ(ఎం) 20వ మహాసభలో పోతినేని

నవతెలంగాణ-నర్సంపేట

పేదల విముక్తికి ఏకైక మార్గం ఎర్ర జెండానే.. అన్ని సమస్యలకు ఎర్ర జెండానే పరిష్కారం చూపుతుంది..ప్రపంచవాప్తంగా కమ్యూ నిస్టు భావజాలం..ఎర్ర జెండా ప్రభంజనం ఉవ్వెత్తున రగులుతుంది..వరంగల్ జిల్లాలో తిరిగి ఆ రోజులు రావాలంటే పేద జనం ఏకం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. తొలత వరంగల్ రోడ్డు కూడలి నుంచి డప్పు నృత్యాలు, ప్రభ బండ్ల ప్రదర్శనలతో జనం భారీగా సభ స్థలం వద్దకు చేరుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో పోతినేని మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ నర్సంపేట ఒక నాడు "నర్సంపేట రగులుతుందిరా..భూస్వామ్యం కాలుతుందిరా.." అనే నినాదం రాష్ట్రం నలుమూలనా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఎర్ర జెండా పేదలు, కష్ట జీవులకు ఆలాంబనగా నిలిచిందన్నారు.భవిష్యత్తు అంతా ఎర్ర జెండాదేనని, సీపీఐ(ఎం) మహాసభలు ఒక రాజకీయ పార్టీగానో నిర్వర్తించడం లేదన్నారు. ప్రజల పట్ల బాధ్యత కలిగిన పార్టీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దారి చూపే ఉద్యమాలను బలోపేతానికి దోహదం కానుందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన వాగ్దానాలను పక్కన పెట్టి అరకొరగా అమలు చేసి సంబురాలు చేసుకుంటుందన్నారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు 2023 డిసెంబర్ 9వ తేదీ నుంచి రూ.2,500లు ఇస్తామని హామీనిచ్చిందన్నారు. ఇప్పటి వరకు ఆ పథకం ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ యేడాదిలో ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.30 వేలు బాకి పడిందని గుర్తు చేశారు. కేవలం ఎర్ర బస్సు ఉచితం ప్రయాణం అమలు చేసి ఆరు గ్యారెంటీలు అమలు చేశామని చంకలు గుద్దుకుంటుందని విమర్శించారు. ముందుగా బాకి పడిన రూ.30 వేలు చెల్లిస్తే ప్రతి మహిళ సొంతగా రూ.30 చెల్లించి బస్సు టికెట్ కొనుక్కోగలుగుతుందన్నారు. హామీల అమలు పట్ల చిత్తశు



ద్ధి ఉండాలని హితవు పలికారు. గత కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఇస్తామని చెప్పి మోసగించిందని తాము అధికారంలోకి వస్తే ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యేడాదిలో ఒక్కటైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఇప్పటికే నాలుగోవంతు పాలన పూర్తి చేసుకొందని ఎన్నికల ముందు యేడాది పోతే మిగిలింది మూడేండ్లు మాత్రమేనని గుర్తించాలన్నారు. కేసీఆర్ ఒదిలిపెట్టిన చెప్పుల్లో రేవంత్‌రెడ్డి వెళ్తున్నాడని కొత్తగా ఇచ్చిందేమి లేదన్నారు.

మరో వైపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేవుడి పేరు చెప్పి ప్రజలను విభజిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీకి ఒక్క సారైనా అవకాశం ఇవ్వాలని బండి సంజయ్ అడుగుతున్నాడన్నారు. మసీదులు కూలగొట్టి శవాలు ఉంటే ముస్లీలకు ఇస్తామని, లింగాలు ఉంటే హిందువులకు అప్పగిస్తామంటూ చెబుతూ ప్రజల్లో మతతత్వాన్ని రెచ్చగొడుతున్నాడన్నాడు. ఇందుకా బీజేపీ అవకాశం ఇచ్చేందటూ ప్రశ్నించారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంతో 10లక్షల ఎకరాలు పంచిపెట్టి నాలుగు వేల గ్రామాలను విముక్తులను చేసిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని గుర్తు చేశారు. లౌకికతత్వానికి పట్టుకొమ్మ, ఉద్యమాలకు కేంద్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. బీజేపీ మతతత్వ భావాలను తిప్పికొట్టడానికి జాగ్రత్తగా ఆలోచించాలని సూచించారు.రాష్ట్రంలో పేదలు కష్టాల్లో ఉన్నారని ప్రతి పేదోడి గుడిసె మీద ఎగురుతుందని ఎర్ర జెండా మాత్రమేనన్నారు. 2023 నాటికి దేశంలో ఒక్క గుడిసె కూడా ఉండదని పక్క ఇండ్లు నిర్మించి ఇస్తామని బీజేపీ చెప్పిందని ఈ 11యేండ్లలో ఒక్క ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేతకాక బీజేపీ మతం పేరిట చిచ్చుపెట్టి అడ్డదారిలో అధికారంలోకి రావడానికి ప్రయత్ని స్తుందన్నారు. ప్రజలు ఎవరు కాపాడుతారో, ఎవరు తమను విముక్తులను చేయగలరో ఆలోచించే సమయం ఆసన్నమైందనడానికి ఇందుకు నిదర్శన మన్నారు. ఈ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నలగంటి రత్నమాల మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పోరాటాలే పరిష్కారమన్నారు. బీజేపీ పాలనలో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారని, పెరిగిన ధరలతో పౌష్టికాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్త చేశారు. ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జీ.నాగయ్య, రాష్ట్ర నాయకులు జీ. రాములు, కాసు మాధవి, జిల్లా కార్యదర్శి చింతామల్ల రంగయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య . సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, బషీర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకష్ణ కందికొండ రాజు, ఇప్ప సతీష్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, నాగమణి నాయకులు తదితరులు పాల్గొన్నారు. కవి, రచయిత యోచన సారథ్యంలో పాడిన పాటల సీడీని ఆవిష్కరించారు.

ఘనంగా ప్రారంభమైన మహాసభలు

పట్టణంలోని సిటీజన్ క్లబ్‌లో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా20వ మహా సభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత అమరవీరుల స్తూపానికి నివాళ్లర్పించారు. తదుపరి ప్రతినిధులతో మహాసభ ప్రారంభం కాగా జిల్లా కార్యదర్శి చింతమళ్ల రంగయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జీ రాములు ప్రారంభోపాన్యాసం చేశారు.

'సీకేఎం' సిబ్బంది నిర్లక్ష్యం !?

బర్త్ సర్టిఫికెట్‌ల కోసం బాధితులకు తప్పని పాట్లు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని సీకేఎం హాస్పిటల్‌లో పుట్టిన పిల్లల సంఖ్యను ప్రతిరోజు ఆన్లైన్‌లో నమోదు చేయడంలో సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. దీంతో బాధిత తల్లిదండ్రులు పిల్లల జనన ధ్రువీకరణ పత్రాల కోసం మున్సిపల్ కార్పొరేషన్‌కు పరుగులు తీస్తున్న దుస్థితి నెలకొంది. అక్కడా ఆన్లైన్‌లో



వివరాలు లేవని చెప్పడంతో ఆందోళనకు గురవుతున్నారు. అక్కడినుండి చేసేదేమీ లేక సీకేఎం ఆస్పత్రిలో సంప్రదించగా రిజిస్టర్‌లో పేర్లు నమోదు చేశారే తప్ప వాటిని సిబ్బంది ఆన్లైన్ నమోదు చేయలేదని వాపోతున్నారు. సుమారు ఒక రోజు 25నుంచి 30 మంది అడ్మిషన్ అవుతున్నారు. 10 నుంచి 15 ఆపరేషన్లు అవుతున్నాయి. అయితే ఈ క్రమంలో జననాల సంఖ్యను ఆన్‌లైన్‌లో నమోదు చేసే క్రమంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడం వల్ల రిపోర్టును జీడబ్ల్యుఎంసీకి పంపడంలేదు. అందువల్ల జనన ధృవీకరణ పత్రం తీసుకునేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై 'నవతెలంగాణ' వివరణ కోరగా మున్సిపాలిటీ, సీఎం హాస్పటల్ అధికారులు దోబుచులాడుతున్నారు. కానీ కచ్చితంగా ఆన్‌లైన్ చేయాల్సిన బాధ్యత మాత్రం సీకేఎం ఆస్పత్రి సిబ్బంది ఉంది. జనన నమోదులు సక్రమంగా చేయకపోవడంతో బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. సర్టిఫికెట్ కావాలంటే నాన్ అవైలబిలిటీ తీసుకొని ఆర్డిఓ విధానం ద్వారా సర్టిఫికెట్ పొందాలని సంబంధిత అధికారులు చెప్పడంతో బాధితులు నిర్ఘాంతపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సీకేఎం ఆస్పత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

సర్టిఫికెట్ కోసం గోస పడుతున్నాం

ప్రభుత్వ హాస్పిటల్‌లోకు వెళ్లితే వైద్యంతో పాటు జనన ధ్రువీకరణపత్రం సక్రమంగా అందుతాయి అను కుంటే డాటా ఎంట్రీ ఆపరేటర్ సక్రమంగా నమోదు చేయక పోవడంతో హాస్పిటల్లో పుట్టి నప్పటికీ బయట పుట్టిన పిల్లల వలే ఆర్డిఓ నుంచి సర్టిఫికెట్ తీసుకోవాలని చెప్పుతున్నారు.

పూర్ణ (వరంగల్)

అంత గందర గోళంగా ఉంది

2019లో సీకేఎం హాస్పిటల్‌లో బాబు పుట్టాడు. బాబుకు పుట్టి నప్పుడు అనారోగ్య పరిస్థితి ఏర్పడడంతో హాస్పిటల్ చుట్టూ తిరిగాము. సీకేఎం హాస్పటల్‌లో ఆన్‌లైన్లో నమోదు చేయక పోవడ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి జనన ధ్రువీకరణ పత్రం అందించాలి.

భాస్కర్ గీసుగొండ

దీక్షా దివస్ కాదు.. దొంగ దీక్షా దివస్



విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-సంగెం

బీఆర్ఎస్ నాయకులది దీక్షా దివస్ కాదని, అది దొంగ దీక్ష అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు సెంటిమెంట్ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నిరాహార దీక్ష పేరుతో ఫ్లూయిడ్స్ దీక్ష చేసి అద్భుతంగా నటించి ప్రజలను మోసం చేసిన దొంగ కెసిఆర్ అని విమర్శించారు. దొంగ దీక్షతో ఉద్యోగాలను రెచ్చగొట్టి యువతను బలిదానాల వైపు నడిపిన దుర్దినమని, ఆత్మబలి దానాలు చేసిన బిడ్డలకు కనీస గుర్తింపు లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగాం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్పల్లి రమేష్, నరసింహ నాయక్, రవికుమార్, వీరమ్మ, సంధ్యారాణి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందివ్వడం పేద ప్రజలకు గొప్ప వరమని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 54మంది లబ్దిదారులకు రూ.16లక్షల500 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని, గతంలో ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని, నేడు లబ్దిదారులకు నేరుగా అందజేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్దిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో



తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణలక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్‌లో కూడా అవినీతికి పాల్పడిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్, ఏఓ యాకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగాం రమేష్ వర్కింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, గుగులోత్ వీరమ్మ, సంధ్యారాణి, రాధిక, జగన్నాథ చారి, వెంకటయ్య, జున్న రమేష్, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగిన సామాజిక తనిఖీ

- ఉపాధి హామీ కూలీలకు న్యాయం జరిగేలా చూడాలి

- వరంగల్ డిఆర్డిఏ పీడీ కౌసల్యాదేవి

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక సజావుగా సాగింది. తనిఖీలో డిఆర్డిఎ పీడీ కౌసల్య దేవి, ఎంపీడీఓ కిషన్, ఏపీఓ ధోనికెల కుమార్ గౌడ్ పాల్గొన్నారు. 01-04-2023 నుండి మార్చి 31-03- 2024 వరకు ఈజీఎస్ పనుల్లో జరిగిన కూలీలకు సంబంధించి 4కోట్ల56లక్షల పదహారు వేల836రూపాయలు మెటీరియల్ వివరాలు, రూ.4కోట్ల74లక్షల 97,416, మనఊరు-మనబడికి సంబంధించి రూ.52 లక్షల34వేల662, పంచాయతీ రాజ్ వర్కులకు సంబంధించి ఒక కోటి 13 లక్షల 70 వేల 344 లకు సంబంధించిన 40 గ్రామాలకు ఆడిట్ నిర్వహించారు. ఇందులో పెనాల్టీ కింద 35, 888 రూపాయలను విధించడం జరిగినట్లు తెలిపారు.



ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచాలి

ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి కొంత అనుసంధానం చేశారు కనుక గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేలా అధికారులు కృషి చేయాలని డిఆర్డిఏ పీడి కౌసల్యదేవి అన్నారు. సామాజిక దానికి సజావుగా జరిగినప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్లు మాస్టర్లు, రికార్డుల నిర్వహణలో కొంత విఫలమయ్యారని తెలిపారు. సామాజిక తనిఖీల్లో అవకతవకలు బయటపడిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ సామాజిక తనిఖీలో ఎస్-కో పుష్పలత, ఎంపీఓ కుచాన ప్రకాష్, డిఆర్డిఏ సూపర్డెంట్ రమేష్, ఏపిఓ మాధవి, ఎస్టిఎం సాయి విజ్ఞానేందర్, అంజుగౌడ్, పిఆర్ ఏఈ కిరణ్, కుమార్ శ్రీప్రియ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా రైతు పండగ ఉత్సవాలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో రైతు పండుగ ఉత్సవాలు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు మాటాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు క్వింటా సన్నధాన్యానికి రూ. 500 ప్రోత్సాహకం అందిస్తుందని తెలిపారు. సంక్రాంతి వరకు రైతు భరోసా పథకాన్ని కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. క్వింటాకు రూ.500 బోనస్ రైతులకు అందడంతో వారి కళ్లలో ఆనందం వెల్లువిరుస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో గిట్టుబాటు ధర అందక, పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పుల ఊబిలో పడిపోయారని అన్నారు. ఈ వేడుకలలో మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, శాఖమూరి ముఖేష్, వీరమనేని సాగర్, వాసుదేవరెడ్డి, మండవ ప్రసాద్రావు, కర్నాటి యాదగిరి, మల్లోజు బ్రహ్మచారి, గంద్రాతి శ్రీను పాల్గొన్నారు.



సంగెం : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రైతు పండుగ కార్యక్రమం శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి చట్ల యాకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతు సోదరులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమం వీక్షించుటకు, రైతు పండుగను జరుపుకునేందుకు సంగెం రైతు వేదికలో ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. రైతులు హాజరై రైతు పండుగలో భాగస్వాములు కావాలని కోరారు.

పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో మాజీ వన్నాల శ్రీరాములు కుమారులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వాక్ ఫౌండేషన్ ద్వారా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పాఠశాల వజ్రోత్సవ వేడుకల కమిటీ అభ్యర్థన మేరకు వాక్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు సీసీ కెమెరాలను అందించినట్టు డాక్టర్ వన్నాల వెంకటరమణ తెలిపారు. పాఠశాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ ఉపాధ్యాయ బందం, సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల కమిటీ సభ్యులు ఎద్దు సత్యనారాయణ, రాయపురపు కుమారస్వామి, పెంచికాల కుమారస్వామి, పోషల వెంకన్న, నాంపల్లి యాకయ్య, గుంటి కుమారస్వామి, గుంటి కుమారస్వామి, ఊట్ల పెద్దిరెడ్డి, అనవాస ప్రేమ్ ప్రసాద్, బొల్లం కుమారస్వామి, సంజీవ, జోగుల సంపత్,అనిల్, మహారాజ్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే అనురాధ

నవతెలంగాణ-ఖానాపురం

మండల ఆయకట్టు ధాన్యాగార ప్రాంతం కావడంతో రైతులు పండించిన ధాన్యాన్ని అలస్యం చేయకుండా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే అనురాధ అన్నారు. ఈ సంద ర్భంగా వారు మండ లంలోని ఐనపెల్లి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించి పరిశీ లించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. ధాన్యం తేమ లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు వరి కోతలు ముగిసిన తర్వాత వ్యవసాయ భూమిలో ఉన్న వరి కోయలను కాల్చకూడదని అన్నారు. తద్వారా మిత్ర కీటకాలు, నేల ఆరోగ్యం, భూసారం, భూ కర్షనము, ఎక్కువ స్థాయిలో తగ్గిపోయి పంటలు దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. పర్యావరణానికి సైతం హానికరం అని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్, సెంటర్ ఇన్చార్జ్ వినయ్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

గుప్తనిధుల కోసం తవ్వకాలు చేస్తే శిక్ష తప్పదు

- పరకాల ఏసీపీ కిషోర్ కుమార్



నవతెలంగాణ-దామెర

గుప్తనిధుల కోసం త్రవ్వకాలు జరిపితే చట్టప్రకారం శిక్ష తప్పదని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం దామెర పోలీస్‌స్టేషన్‌లో గుప్త నిధుల తవ్వకాల వివరాలను వెల్లడించారు. గత నెలలో పులుకుర్తి గ్రామ శివారులోని చంద్రగిరి కొండలపై గల ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపగా దామెర రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తుచేసి నేరస్తులను అదుపులోకి తీసుకున్నారు. బైరాన్‌పల్లి భూక్య శీను, ఏనుమాముల గొలుసు నరేష్, వరంగల్ లక్ష్మీపురం కే.భరత్ కుమార్, రంగసాయిపేట లింగంపల్లి నాగరాజు, పాకాల అశోక్ నగర్‌కు చెందిన బొంత రమేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో మరోఇద్దరు నేరస్తులు పరారీలో ఉన్నారన్నారు.గుప్తా నిధుల కోసం ఎవరైనా తవ్వకాలు జరిపితే చట్టా ప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. చాకచక్యంగా నేరస్తులను గుర్తించి అరెస్టు చేసిన దామెర ఎస్సై కొంక అశోక్‌లను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్, ఎస్సై కొంక అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 10వ డివిజన్ కాపువాడలో రూ.30లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దశలవారిగా అన్నివార్డుల్లో సైడ్‌డ్రైన్, సీసీరోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డునిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు శోభనబోయిన కుమార్ యాదవ్, సతీష్, హరిసింగ్, రాజు, యాకుబ్, నసీర్, అజార్, మోహిని అలీ, సారయ్యారాజు, యాదగిరి, లవకుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు స్వెట్టర్లు అందించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మున్సిపల్ కార్మికులకు వెంటనే చలికోట్లు అందించాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) హసన్‌పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 55, 56వ డివిజన్ ల కార్మికులతో కల్లు మండువ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బరుపట్ల మహేష్ మాట్లాడుతూ వానాకాలంలో ఇవ్వవలసిన వానకోట్లు చలికాలంలో ఇవ్వడం, చలికాలంలో ఇవ్వవలసిన చలికోట్లు ఎండాకాలంలో ఇస్తారా? అని అధికారులను ప్రశ్నించారు. మునిసిపల్ కార్మికులు ఎండకు ఎండకు, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ తమ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నా కార్పొరేషన్ ఉన్నతాధికారులు మాత్రం వారికి ఇవ్వాల్సిన కనీస మెటీరియల్ ఇవ్వడం లేదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హసన్‌పర్తి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సురేష్, జిల్లా కమిటీ సభ్యులు రామంచ శ్రీలత, మొగిలి, సునీత, దేవమ్మ కార్మికులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఐనవోలు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ ఐనవోలు మం డల శాఖను హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన కమిటీచే జిల్లా అధ్యక్షులు సిహెచ్.రవీందర్ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లా డుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డిని ప్రథ మ ప్రాధాన్యత ఓటుతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ మండల మహాసభలో జిల్లా కార్యదర్శులు సిఎస్ ఆర్ మల్లిక్, చుంచుకాల లింగారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె సదానందం, పూర్వ మండల ప్రధాన కార్యదర్శి బి బ్రహ్మాచారి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

టీఎస్ యూటిఎఫ్ ఐనవోలు మండల నూతన కమిటీ అధ్యక్షులుగా బి. నరసింహచార్యులు పీఎస్ వనమాలకనపర్తి, ప్రధాన కార్యదర్శిగా బి రాము హైస్కూల్ ఐనవోలు,ఉపాధ్యక్షులుగా విజయభాస్కర్‌రెడ్డి పీఎస్ సింగారం, మహిళా ఉపాధ్యక్షురాలుగా శారద హైస్కూల్ పున్నేల్, కోశాధికారిగా జి.అశోక్ యూపీఎస్ గర్మిళ్లపల్లి, కార్యదర్శులుగా పరమేశ్వర్ పీఎస్ పున్నేలు, సురేఖ పీఎస్ కక్కిరాలపల్లి, జ్యోతి పీఎస్ నందనం, కాసాని స్వప్న, సుమలత, అయేషా అఫ్రీన్ కేజీబీవీ ఐనవోలు, కుటుంబారావు, శ్రీనివాస్ యుపిఎస్ గర్మిళ్లపల్లి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు, యువకులు స్మార్ట్ ఫోన్‌కు అలవాటు కావద్దని, దూరంగా ఉంటేనే ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు శుక్రవారం ప్రిన్సిపల్ కందగట్ల కోటేష్ అధ్యక్షతననిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఆయనపాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్, మానసిక రుగ్మతల నివారణ గురించి వివరించారు. మొబైల్ ఫోన్ అడిక్షన్‌కు దూరంగా ఎలా ఉండాలో ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకో వాలని ఎంఈఓ బిక్షపతి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. స్పెషల్ క్లాసెస్ సమయంలో స్నాక్స్‌ఇవ్వటం లేదని, మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండటం లేదని, గేమ్స్ కు స మయం కేటాయించడం లేదని విద్యార్థులు ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపైస్పందించిన ఎంఈఓ క్రీడలతోనే శారీరక, మానసిక శ్రమ కలుగుతుందని, విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో ఫిజికల్ డైరెక్టర్ తో శిక్షణ ఇవ్వాలని ఇన్చార్జి హెచ్‌ఎం భాస్కరరావు కు సూచించారు. మధ్యాహ్న భోజనంపై టేస్ట్ రిజిస్టర్‌లో భోజనం బాగుందా, లేదా అనే వివరాలు రాయాలని విద్యార్థులకు సూచించారు. స్నాక్స్‌విషయాన్ని డీఈఓ దృష్టికి తీసుకెళ్తారన్నారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆ యన వెంట సీఆర్‌పీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ మండల ఏర్పాటుకు కృషి : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

కొత్తకొండ మండల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్త కొండ వీరభద్ర స్వామి ఆలయంలో ఆయన శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వీరభద్ర స్వామి కొండపైకి సందర్శకులు వెళ్లడానికి 10 లక్షల వ్యయంతో నూతన మెట్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు 16 లక్షల రూపాయలతో నిర్మించిన పల్లె దవాఖాన ను ప్రారంభించారు వీరభద్ర స్వామి దేవాలయ అభివద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించి అభివద్ధి చేస్తామని పేర్కొన్నారు దేవాలయ పరిధిలోని రోడ్డు గుంతలు పూర్తడంలో ఆర్ అండ్ బి అధికారులు చొరవ చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయ కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు కాంగ్రెస్‌ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపనులను చూసి బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకుల కళ్లు మండుతున్నాయని ఎద్దేవ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా, ఈవో కిషన్‌రావు, కొలుగూరి రాజు, చిట్టెంపల్లి ఐలయ్య, మాడుగుల ఎగ్రా, మంజులక్క, ఆదరి రవీందర్, స్వరూప రాజమణి, సమ్మయ్య, రాజు పాల్గొన్నారు.

భావి శాస్త్రవేత్తలుగా నేటి విద్యార్థులు ఎదగాలి : ఎమ్మెల్యే నాయిని

- జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం



నవతెలంగాణ-నయీంనగర్

నోబెల్ పురస్కార గ్రహీత, ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని తేజస్వి పాఠశాలలో జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండలోని సైన్స్ సెంటర్ ను ఆధునికరించడానికి రూ.10కోట్లు వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. త్వరలోనే వాటి పనులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్,నాగరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. సైన్స్‌లేకుండా జీవితం లేదన్నారు. సైన్స్ ఫెయిర్ లలో పాల్గొన్న ప్రదర్శనలన్నింటిని టీచర్లు రాసుకొని తమ పాఠశాలలో విద్యార్థులకు వివరించాలన్నారు.

ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్‌ఫెయిర్ దోహదపడుతుందన్నారు. హనుమకొండజిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ తమలోని సృజనాత్మక ఆలోచనలు, శాస్త్ర సాంకేతిక అంశాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అనేది గొప్ప అవకాశం అన్నారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రాక్టికల్స్ ఎక్కువగా చేస్తే విద్యార్థులకు ఆ సబ్జెక్టు అంతగా అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద ల్యాబ్ లను అభివృద్ధి చేశామన్నారు. అంతేగాక స్మార్ట్ టీవీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎక్కువగా ప్రయోగాల వీడియోలను చూపించాలని ఉపాధ్యాయులకు సూచించామని కలెక్టర్ తెలిపారు. హనుమకొండ డీఈవో డి.వాసంతి మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 20 వేల మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వీరందరికీ పాఠశాల దశ నుంచి సైన్స్ పట్ల అభిరుచి కలిగేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సైన్స్ ఫెయిర్ లో నాణ్యమైన ప్రదర్శనలు రావడానికి గాను సైన్స్ టీచర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ప్రదర్శనతో పాటు పేపర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, డిస్కషన్స్ లాంటివి కూడా నిర్వహిస్తున్నామన్నారు.

గతంలో జాతీయ స్థాయి పోటీకి హనుమకొండ విద్యార్థులు ప్రదర్శనలు వెళ్లారని తెలిపారు. ఈ ప్రదర్శనలో 120 ఇన్‌స్పైర్ ఎగ్జిబిట్లు, 106 జిల్లా స్థాయిబాల వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, తేజస్వి పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్షాదివస్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉద్యమనేత కేసీఆర్ ప్రాణాలను సైతం ఫణంగాపెట్టి పోరాటానికిదిగి కేంద్రం మెడ లువంచి తెలంగాణ సాధనకు అడుగు పడిన రోజు 4 కోట్ల జనం జై తెలంగాణ, మా తెలంగాణ మాకు కావాలి అని కొట్లాడిన తరుణం అని మాజీ చీఫ్‌విప్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాకారం వేసిన కేసీఆర్ సకలజనుల జంగ్ సైరన్ ఢిల్లీ కోటలను బీటలు వారించారన్నారు. అనంతరం కాలినడకన నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్, భారతరత్న అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సతీష్‌బాబు, చల్లా ధర్మారెడ్డి, మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, మాజీ జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ యూనివర్సిటీ క్రాస్ జంక్షన్ వద్ద కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. అఖిలభారత పద్మశాలీ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్సిటీజంక్షన్ వద్ద కొండా లక్ష్మణ్ బాబూజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘం పెద్దలు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి, చేనేత కండువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శులు వైద్యం రాజగోపాల్, తవుటం రవీందర్,ప్రధానకార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణు గోపాల్,మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, గైని సత్యనారాయణ, సత్యారి సంతోష్ పాల్గొన్నారు.

ఏకపక్ష తీర్మానాలను ఉపసంహరించుకోవాలి

పాలసీ తీసుకునే అర్హత వయసు పెంచాలి

కనీస బీమా రూ.2లక్షల నుండి లక్షకు తగ్గించాలి

ఫిబ్రవరి 11న ఛలో పార్లమెంటుకు కోటి సంతకాల సేకరణ

ఎల్ఐసి ఏజెంట్లకు కమిషన్ పెంచాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి

ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏకపక్షంగా పెట్టిన తీర్మానాలను వెంటనే ఉపసహరించుకోవాలని, ఎల్ఐసి యాజమాన్యం ఏజెంట్ల నుండి కమిషన్ రికవరీ చేసే క్లాక్ బ్యాక్ ఆఫ్ కమిషన్ నిబంధనను వెంటనే తొలగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనంకొండ బాలసముద్రం లో ఎల్ఐసి ఆఫీస్ ఆవరణలో డివిజన్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు అధ్యక్షతన వరంగల్ డివిజన్ పరిధిలో ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా నిర్వహించగా ముఖ్య అతిథులు ప్రభాకర్‌రెడ్డి, మంజునాథ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో కనీస జీవితకాలం పెరుగుతున్నందున ఇన్సూరెన్స్ తీసుకునే వయసును పెంచాల్సింది పోయి ప్రవేశ వయసును 55 ఏళ్ల నుండి 50 ఏళ్లకు తగ్గించాలని నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరారు. కనీస ఇన్సూరెన్స్ రూ.2 లక్షల నుండి గతంలో లాగా రూ.1లక్షకు తగ్గించాలని ఏజెంట్ల నుండి కమిషన్ రికవరీ చేసే క్లాక్‌బ్యాక్‌ఆఫ్ కమిషన్ నిబంధన తొలగించాలని, పెరిగిన ధరలకనుగుణంగా ఏజెంట్ల కమిషన్ పెంచాలని, ఎల్ఐసి హెల్త్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. పాలసీహోల్డర్ లోన్‌పై వడ్డీ తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ మాట్లాడుతూ ఎల్ఐసి పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ 2025 ఫిబ్రవరి 11న ఛలో పార్లమెంట్ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామని ప్రతి ఎల్ఐసి ఏజెంట్ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. పాలసీ హోల్డర్‌కు రూ.5 లక్షల పైన ఉన్న ఎల్ఐసి ప్రీమియం జీఎస్టీని ఎత్తివేయాలని, ఐఆర్‌టీ ద్వారా ప్రవేశపెట్టిన బీమా సుగంధానల్‌ను రద్దు చేయాలన్నారు. పాలసీదారులు తీసుకున్న రుణం అసలు వడ్డీలను మూడు నెలకు ఒక్కసారి నేరుగా చెల్లించే అవకాశం కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డివిజనల్ సెక్రెటరీ కమటం స్వామి, కోశాధికారి మొద్దు రమేష్, స్టేట్ సెక్రెటరీ తన్నీరు కుమార్, రామ నరసయ్య, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ప్రభాకర్, డివిజన్ నాయకులు బ్రాంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుర్రపుప్రసాద్



నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి హన్మకొండ జిల్లా ధర్మసాగర్ వాస్తవ్యులు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు యువ నాయకులుగా గుఱ్ఱపు ప్రసాద్‌ను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని, పద్మశాలీ సమాజ సేవలో ఉన్న మీరు మీసేవలు ధర్మసాగర్ మండల ప్రాంతానికే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీ జాతి శ్రేయస్సు, చైతన్యం, ప్రగతి, హక్కుల సాధన కోసం మీసేవలు వినియోగించుకోవాలని భావించి, మీకు ఈ గురుతర భాధ్యతలను అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించేందుకుప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

గుర్రపు బగ్గీపై గురువుకు ఊరేగింపు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

శిష్యుల అభిమానం తమకు పాఠాలు చెప్పిన గురువుపై పూలవానై కురిసింది. తమకు పీజీలో పాఠాలు చెప్పిన, ఎంఫిల్, పీహెచ్‌డీలో గైడ్‌చేసిన ప్రొఫెసర్‌ను ఉద్యోగ విరమణ సందర్భంగా వినూత్న రీతిలో వీడ్కోలు పలికారు. గుర్రపుబగ్గిలో ఊరేగించి గురుభక్తి చాటుకున్నారు. కేయూ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో ప్రొఫె సర్ తౌటంశ్రీనివాస్ రిటైర్మెంట్ సందర్భంగా శుక్రవారం ఈ సన్నివేశం చోటు చేసుకుంది. ప్రొఫెసర్ శ్రీనివాస్ విద్యార్థులతో పాటు యూనివర్శిటీలోని తోటి అధ్యాపకులతో ఆప్యాయంగా ఉంటూ అందరి మన్ననలు పొందారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీనివాస్, లక్ష్మీప్రసన్న దంపతులను ఆయన శిష్యులు గుర్రపు బగ్గీపై యూనివర్సిటీలో ఊరేగించారు.అడుగడుగునా వారిపై పూల వర్షం కురిపించారు. విద్యార్థులు ఆడి పాడారు.1991లో సోషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధుల్లోచేరిన శ్రీనివాస్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా పని చేశారు. యూనివర్శిటీ ఎగ్జామినేషన్ అడిషనల్ కంట్రోలర్ గా, ఎన్ ఎస్ఎస్ యూనివర్శిటీ కోఆర్డినేటర్ గా, ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ గా, సోషియాలజీ విభాగం హెడ్ గా, బీఓఎస్ గా పని చేశారు.

అనుమతులు లేని వైబ్రాంట్, వీఎంసీ అకాడమీలను మూసివేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ అనుమతి లేకుండానే అకాడమీల పేరుతో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న వైబ్రాంట్, వీఎంసీ అకాడమీలను మూసివేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లాకార్యదర్శి డి.తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవిలు డిఐఈఓ గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. హనుమకొండ నగరంలో అనుమతి లేకుండానే అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తూ, ఇతర కాలేజీల పేర్లతో బోర్డుకుఫార్వర్డ్ చేస్తూ ఫీజులనుకడుతూ మోసం చేస్తున్న అకాడమీలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో ప్రేక్షకపాత్ర వహించడం వల్లే యాజమాన్యాలు ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నారని, ఫీజుల వసూలు మీద ఉన్న దష్టి విద్యార్థుల భవిష్యత్తు మీదలేదని, యజమాన్యాలకు డబ్బులు, ర్యాంకులే తప్ప అకాడమీల గుర్తింపు మాత్రం తీసుకోవడం లేదని, అనుమతిలేని విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించడం వల్ల నష్టపోతారని తల్లిదండ్రులు గమనించాలని కోరారు.


ఇప్పటికైనా అధికారులు స్పందించి వైబ్రేంట్, విఎంసి అకాడమీ మూసివేసి అందులో ఉన్న విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘటన జరిగినప్పుడే అధికారులు హడావిడి చేస్తున్నారు తర్వాత మర్చిపోతున్నారన. ప్రభుత్వ విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యంవల్లే ప్రైవేటు యజమాన్యాలు రెచ్చిపోతున్నారని తెలిపారు.

ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వినతి పత్రంలో కోరారు.

ట్రైసిటీలో ప్రజల మన్ననలు పొందుతున్న 'దేవిక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్'









శస్త్రచికిత్సలో ప్రత్యేకత సాధించిన వైద్యబృందం

తక్కువ ధరలతో అత్యున్నత వైద్యసదుపాయం

అనుభవజ్ఞులైన డాక్టర్ సోమ్యా గోయల్ ఎంఎస్, ఓబిజి

డాక్టర్ డి.మోహన్‌దాస్ వంటి వైద్య బృందం

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతి ముఖ్యమైన వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రై సిటీస్‌గా పేరుగాంచిన పట్టణంలో అతితక్కువ ధరలతో రోగులకు అత్యుత్తమ చికిత్సఅందిస్తున్న ఆసుపత్రుల్లో 'దేవిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ఒక ప్రత్యేకతను సాధించుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్న విషయం అందరికీ తెలిసిందే. గత మూడుసంవత్సరాలుగా 1200 డెలివరీ కేసులు విజయవంతం అవడంతోపాటు, 100కుపైగా నార్మల్ డెలివరీ, 300 లాప్రోస్కోపిక్ కేసులు, 100కు పైగా ఇన్ఫెర్టిలిటీ కేసెస్, 25 వేలకు పైగా ఓపి పేషెంట్లకు చికిత్స అందించి తెలంగాణ ప్రాంతానికి తలమానికమైన వరంగల్ ట్రైసిటీస్ దిగ్విజయవంతంగా వైద్యసేవలు అందిస్తున్న దేవిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ట్రై సిటీస్లోని హన్మకొండలో నెలకొల్పబడి ప్రజల మనలను పొందుతుంది. డాక్టర్ సౌమ్య గోయల్ ఎంఎస్.ఓబిజి డాక్టర్ డి మోహన్ దాస్, శస్త్రచికిత్స బందం, డాక్టర్ లక్ష్మీ దీపక్ నేతత్వంలోని అనస్థీషియా వైద్య బందం, పది సంవత్సరాల అనుభవజ్ఞులైన వైద్య బందంతో కలిసి అత్యుత్తమ చికిత్సను అందజేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని భద్రంగా కాపాడుతుంది. 'శస్త్ర చికిత్సలో ప్రత్యేకత ప్లాసెంటా ప్రీవియాచికిత్స' దేవిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందిస్తున్న అత్యుత్తమ చికిత్సల్లో మచ్చుకు ఒకటిగా చెప్పుకోవచ్చు. వివరాల్లోకి వెలితే 35 ఏళ్ల వయస్సు గల గర్భిణీ, ఆమె 4వ గర్భంలో ఉండగా, దేవిక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ సోమ్యా గోయల్ ఎంఎస్., ఓబిజి ని కలిసి ఆమె దగ్గర క్రమం తప్పకుండా ఆరోగ్య సంరక్షణకు తనిఖీ చేసుకుంటున్నారు . 5వ నెలలో, ఆమె ప్లాసెంటా (మావి అనగా పోషణావయవం) తక్కువగా ఉన్నట్లు డాక్టర్ సోమ్యా గోయల్ గుర్తించారు. ఈ పరిస్థితిని ప్లాసెంటా ప్రీవియా అని పిలుస్తారు. డాక్టర్ 9 నెలల గర్భధారణ సమయంలో మావి యొక్క స్థితిని తెలుసుకోవడానికి ఎంఆర్‌ఐ స్కాన్ చేసారు. దీనిలో ప్లాసెంటా మూత్రాశయంలోకి కూడా విస్తరించినట్లు కనుగొనబడింది. పూర్తి జాగ్రత్తలతో డాక్టర్ డి మోహన్ దాస్, సోమ్యా గోయల్ నేతత్వంలోని శస్త్రచికిత్స బందం, డాక్టర్ లక్ష్మీ దీపక్ నేతత్వంలోని అనస్థీషియా బందం కలిసి రోగి కి శస్త్రచికిత్స నిర్వహించారు. అన్ని జాగ్రత్తలు, పూర్తి అవగాహన ఉన్నప్పటికీ, శిశువు డెలివరీ చాలా క్లిష్టమైనది. బేబీ డెలివరీ తర్వాత, రోగికి ఆపరేటింగ్ టేబుల్‌పై విపరీతంగా రక్తస్రావం జరిగింది. మొత్తం గర్భాశయం తొలగించబడింది, సబ్‌టోటల్ హిస్టెరెక్టమీకి బదులుగా, యూరినరీ బ్లాడర్ తెరవబడింది. చికిత్స చేయబడింది. వైద్య బందం శ్రద్ధగల నిర్వహణ కారణంగా రోగికి ఒక్క రోజు మాత్రమే ఐసియు అవసరం పడింది. యాదచ్ఛికంగా రోగి స్వంత సోదరికి గత సంవత్సరం ఎంజిఎం ఆసుపత్రిలో ఇలాంటి సమస్య వచ్చింది.కొన్ని రోజులు వెంటిలేటర్‌పై ఉంచబడింది. ఇక్కడ విషయం ఏమిటంటే, తల్లి, నవజాత సమస్యలు, వయస్సు ,బహుళత్వంతో తీవ్రంగా పెరుగుతాయి.

పాండవుల గుట్టలను డీఎఫ్ఓ సందర్శన



నవతెలంగాణ-రేగొండ

మండలంలోని పర్యాటక కేంద్రమైన పాండవుల గుట్టను, బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి సందర్శించారు. పాండవుల గుట్ట అభివృద్ధికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. బుగులోని జాతర అభివృద్ధి కోసం నిధులు మంజూరయ్యాయి. కాగా అటవీ శాఖ అధికారులు అనుమతి కోసం ఇవ్వాల్సిందిగా కోరడంతో అధికారులు శుక్రవారం పాండవుల గుట్టలు, బుగులోని జాతర జరిగే గుట్టలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు నరేష్, గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, నాయకులు కట్ల చిన్ని, కడారి జనార్ధన్, గంగుల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి : డీఆర్డీఓ



నవతెలంగాణ-భూపాలపల్లి

జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటరుగా నమోదు కావాలని భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మంగిలాల్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ క్రీడా మైదానంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం, యువతకు ఓటు హక్కు నమోదుపై 2 కే రన్ నిర్వహించారు. క్రీడా మైదానం నుండి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ఈ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగిలాల్ మాట్లాడారు. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రం మార్పు, మరణించిన వ్యక్తుల ఓటు హక్కు తొలగింపు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. స్వీకరించిన అభ్యంతరాలను డిసెంబర్ 24 వరకు పరిష్కరించి 2025 జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారని అన్నారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. డీఆర్డీఓ నరేష్, డీపీఆర్ఓ శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిటీలు అబ్బాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్ష తెలంగాణ మలి దశ ఉద్యమానికి ఊపిరి

- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,
- మాజీ ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-భూపాలపల్లి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్ష తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిందని, కేసీఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన దీక్ష దివస్ యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిందని, దాంతో తెలంగాణ రాష్ట్రం సహకారం అయిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏ దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భూపాలపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుండి పాదయాత్రగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్ లోని అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాటి ఉద్యమం ఫొటో గ్యాలెరి, కేసీఆర్ పై చేసిన డాక్యూమెంటరీ వీడియో తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దీక్ష దివస్‌లో వారు మాట్లాడారు. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్ నిరాహార దీక్ష నేటికీ 15 సం వత్సరాలు అయిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత ఏ రకమైన పురోగతి సాధించుకున్నామో భూపాలపల్లి జిల్లా ఇందుకు ఉదాహరణ అని వివరించారు. రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరులకు సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, బీఆర్ఎస్ నాయకులు కళ్లెపు రఘుపతిరావు, మండల విద్యాసాగర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ నూనె రాజు, బద్ది సమ్మయ్య, బానోత్ రజిత జుమ్మలాల్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

కేసీఆర్ మడమ తిప్పని పోరాట నేత

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌రావు



నవతెలంగాణ - ములుగు

కేసీఆర్ మడమ తిప్పని పోరాట నేత అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌రావు గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో దీక్షా దివస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్రపటానికి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దీక్షతో పోరాడారన్నారు. తెలంగాణ వచ్చేడు.. కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో ఉద్యమాన్ని తారస్థాయికి తీసుకొచ్చారన్నారు. నాటి దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున లేచిందంటూ కేసీఆర్ మడమ తిప్పని పోరాటాన్ని నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, పోరిక గోవింద్‌నాయక్, తుమ్మ మల్లారెడ్డి, భూక్య జంపన్న, బీఆర్ఎస్ ములుగు జిల్లా మండల అధ్యక్షులు పాలకు శ్రీనివాస్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ఉద్యమకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే...

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంతర్‌రెడ్డి లక్ష్యం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా... : మంత్రి దనసరి సీతక్క







నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎల్ఆర్ గార్డెన్‌లో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావుతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేకమంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన లేవనెత్తిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ఎన్నికలకు ముందు సమ్మక్క సారలమ్మ సన్నిధి నుండి పాదయాత్ర రేవంత్‌రెడ్డి ప్రారంభించిన సమయంలో జిల్లాకు ఇచ్చిన హామీల నెరవేర్చుతున్నారని అన్నారు. ప్రజల కోరిక మేరకు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేశారని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కోరడంతోనే కేంద్ర ప్రభుత్వం యూనిస్కో గుర్తింపు పొందిన రామప్పకు రూ.73 కోట్లు కేటాయించిందని, ఆ నిధులతో రామప్పలో ఐలాండ్ నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. రుణమాఫీ అందని రైతులకు కొద్దిరోజుల్లోనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 3వేల500 ఇండ్లు కేటాయించిందని, రాష్ట్రంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో 52 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియామకం చేయడం జరిగిందని, ములుగు జిల్లాలోనే 176మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు కేటాయించినట్టు తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజులలోనే జిల్లా కేంద్రంలో రూ.3కోట్లతో బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. రానున్న రోజులలో ములుగు మున్సిపాలిటీగా ఏర్పాటు కానున్నదని అన్నారు. విజయోత్సవ కార్యక్రమంలో అంతడుపుల నాగరాజు కళా బృందం ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సంర్భంగా మంత్రి కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఆర్డీవో వెంకటేష్, డీపీఆర్ఓ రఫిక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తూల రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



పాడి గేదెల యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

వచ్చే నెల 10వ తేదీ వరకు పాడిగేదెల యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, సంఘాలలో సభ్యుల నమోదు, పాడి గేదెలు యూనిట్లు గ్రౌండింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు నిర్వహణ, స్వయం సహాయక సంఘాలు ద్వారా ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 80వేలకు పైగా మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఎవరైనా మిగిలి ఉంటే 10 మంది కలిసి నూతన సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే నెల 5వ తేదీన శిల్పారామంలో జరుగనున్న ఎగ్జిబిషన్‌లో జిల్లాకు 2స్టాళ్లు కేటాయించారని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్సు నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 27 వేల మందిని మాత్రమే నమోదు చేశారని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే నెల 15వ తేదీ వరకు ప్రతి మహిళను నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మరికొన్ని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. డిఆర్డీఏ ద్వారా 30 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగిన పనుల నివేదిక ఇస్తే నిధుల చెల్లింపునకు జాప్యం ఉండదన్నారు. అనంతరం మొరంచపల్లిలో మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహిస్తున్న మోకిడి రమ, దయ్యాల పద్మలతో ముఖాముఖి అయ్యారు. తాము రెండు నెలల క్రితం క్యాంటీన్ ఏర్పాటు చేశామని, ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపగా అభినందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, డీపీఎంలు, ఏపీఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

హహిళలకు అండగా ఇందిరా మహిళా శక్తి

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా సమాఖ్యలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్‌లో అల్పాహారం చేసి నగదు చెల్లించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వాహకురాలు అజ్మీర విజయను ఆరా తీశారు. అల్పాహారంలో వడ తిన్న జిల్లా కలెక్టర్ రుచిగా ఉందని అభినందించారు. స్వయం సహాయక గ్రూపుల సభ్యులు వ్యాపార వేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించేస్థాయికి రావాలని ఆకాంక్షించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి, ఇతర కార్యక్రమాలు జరిగే సందర్భంగా కార్యాలయం ముందర స్టాల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్యాంటీన్ అందరికీ తెలిసేలా పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ నాయక్, డీఈఓ రాజేందర్ తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం ఆస్పత్రులు నడపాలి

- డీఎంహెచ్ఓ సీహెచ్ మధుసూదన్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులను ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రుల్లోని క్యాజువాలిటి,ల్యాబ్, ఎక్సేర్ రూమ్, మెడికల్ స్టార్స్, అల్ట్రా సౌండ్ మెషిన్ గదులను తనిఖీలు చేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు యాజమాన్యాలు నిబద్ధతతో వైద్య సేవలందించాలని అన్నారు. రోగులకు ఇష్టారీతిన పరీక్షలు నిర్వహించకుండా అవసరాన్ని బట్టి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రోగులకు పరీక్షలు, ల్యాబ్ టెస్టుల ధరల పట్టికలను ,తెలుగు ఇంగ్లీషు భాషలలో ఏర్పాటు చేయా లని సూచించారు. హెూమియో ఆస్పత్రుల్లో హోమియో వైద్యం మాత్రమే నిర్వహించాలని తెలిపారు. గైనకాలజిస్ట్, రేడియలగిస్ట్ లేని అల్ట్రా సౌండ్ మెషిన్‌లను సీజ్ చేస్తామన్నారు. ధనార్జనే ధ్యేయంగా కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలందించాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌లో రవి రాథోడ్, పీఎంసీహెచ్ డాక్టర్ శ్రీదేవి, ఇన్‌చార్జి డెమో శ్రీదేవి, డాటా ఆపరేటర్ మహేష్ పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-రేగొండ

పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు జరిగాయి. మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకు 18 గంటలపాటు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. పదేళ్ల పరిపాలన చేసిన గత బీఆర్ఎస్ ఏమి ఒరగబెట్టిందని మండిపడ్డారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 18 కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు లేని పోనీ ఆరోపణలు చేయడం సబబు కాదని హెచ్చరించారు. అనంతరం జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్ గ్రామాలలో ఇటీవల నిర్మించిన సైడ్ డ్రైనేజీలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. రావుల పల్లి గ్రామంలో రామాలయం ప్రహరీని ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామంలో కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. జూబ్లీ నగర్, తిరుమలగిరి, దమ్మన్నపేట, రాయపల్లి, కనిపర్తి, నాగుర్లపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రేపాక, బాలయ్య పల్లి గ్రామాలలో నూతన జీపి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ఆర్, ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ నాయకులు మోడం ఉమేష్‌గౌడ్, పున్నం రవి, పట్టెం శంకర్, మేకల బిక్షపతి, సూరం వీరేందర్, మటికే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి

చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ



నవతెలంగాణ-చిట్యాల

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో రైతులు వ్యవసాయంలో అనేక రకాల పంటలు పండించి పండగ జరుపుకుంటున్నారన్నారు. రైతుల పండగలో సుమారు 150స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ పరిధి రైతులందరూ తరలిరావాలన్నారు. రైతులు అకుల ఆదిరెడ్డి, నల్లబెల్లి భీమయ్య, మార్కెట్ సిబ్బంది రాజు, సమ్మయ్య, దేవేందర్రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు పండగను విజయవంతం చేయాలి : ఏఓ సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

నేడు మండలకేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించే రైతు పండగ కార్యాక్రమాన్ని విజవంతం చేయాలని ఏఓ సురేందర్ రెడ్డి తెలిపారు.రైతు పండగ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రైతు వేదికలో దృశ్య శ్రవణం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం ప్రసారం కానుందని మండలంలోని రైతులందరు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతుల సంక్షేమాన్ని చాటి చెప్పేందుకే రైతు పండుగ

- తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో రైతులకు చేస్తున్న సంక్షేమాన్ని చాటి చెప్పడానికే రైతు పండగ వేడుకలను నిర్వహిస్తోందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం డిసెంబర్ 7న ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ చేసిందన్నారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తోందని, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో సొమ్ము జమచేస్తున్నామని అన్నారు. గతంలో తరుగు పేరిట రైతులు పడిన బాధను పరిష్కరిస్తూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా గుట్టలకు, రోడ్లకు కాకుండా అసలైన రైతులకు, కౌలు రైతులకు లబ్ధి చేకూ ర్చేలా త్వరలో రైతు భరోసా పథకం అమలు చేస్తుందన్నారు. వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు క్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : ఎగ్గడి అంజయ్య

నవతెలంగాణ-వాజేడు

రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వాజేడు సహకార సంఘం అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య అనాక్నరు. శుక్రవారం ప్రజా విజయోత్సవాల కార్యక్ర మంలో భాగంగా రైతు పండగ కార్యక్రమం పురస్కరంచుకుని వాజేడు మండల కేంద్రంలో రైతు వేదికలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సంవత్సర కాలంలోనే రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసిందన్నారు. రూ.2లక్షలపై బడిన రుణమాఫీ కాని వారికి డిసెంబర్ 9 లోపు రుణమాఫీ చేస్తుందని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోస పోవద్దని, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. జగన్నాథ రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, ఏఈఓ జాఫర్ చెన్నం ఎల్లయ్య పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో రైతు పండగ కార్యక్రమాలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతు పండుగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం బ్యాంకు ఆవరణలో ప్రజా విజయోత్సవాల కార్యక్ర మంలో భాగంగా రైతు పండగ కార్యక్రమాల నిర్వహణలో పలు బ్యానర్లను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, స న్నధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చిందన్నారు. రైతు భరోసా, రైతు బీమా కూడా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. వ వ్యవసాయ పరికరాల కొనుగోలుపై జీఎస్టీ తొలగించారని అన్నారు. పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలను సబ్సిడీపై ఇస్తున్నామన్నారు. పీఏసీఎస్ బ్యాంక్ సీఈవో తిరుపతి అకౌంటెంట్ వెంకన్న, క్లర్క్ జుబేదా బేగం పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్



నవతెలంగాణ -తాడ్వాయి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తాడ్వాయి పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాల యంలో ఏటూర్‌నాగారం డీసీసీ బ్యాంక్ మేనేజర్ నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా రైతు పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ అభివృద్ధే ధ్యేయంగా రైతులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని అన్నారు. దేశంలోనే వరి ధాన్యం పంట దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ రాష్ట్రంగా ఉందన్నారు. ఈనెల 30న రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేస్తారని చెప్పారు. ఏటూర్ నాగారం డీసీసీ బ్యాంక్ సూపర్వైజర్ విక్రమ్, పీఏసీఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజుగా చేయడమే లక్ష్యం : తోట రమేష్



నవతెలంగాణ-మంగపేట

దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతును రాజుగా చేయడమే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో రైతులతో ప్రజా విజయోత్సవంలో భాగంగా రైతు పండుగ రైతే రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరేగా తోటా రమేష్, రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా రైతు భీమా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలను రైతుల అభివ ద్ధి కోసం అమలు చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా సహకార సంఘాల ద్వారా ఎంఎస్పీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తూ ఎరువులు విత్తనాలను అందిస్తుందని రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా రైతు సంక్షేమం కోసం ఈ పథకాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

తహసీల్దార్, ఎంపీడీఓ



నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులకు స్థానిక తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్ సుందర్ సూ చించారు. శుక్రవారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిధి ఆదర్శ పాఠశాల, పెద్దతూండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి ఆహార నాణ్యత పాటించాలని కోరారు. బియ్యం, నిత్యావసర వస్తువు లను పరిశీలించారు. చలికాలం విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్, ఇన్‌చార్జి ఆర్ఐ నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంను తహసీల్దార్ పరిశీలన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్(ఆదర్శ) పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం తహశీల్దార్ మధురకవి సత్యనా రాయణస్వామి పరిశీలించారు. పాఠశాల అధ్యాపకులతో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసి మెనూ పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రజిత,పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి : తహసీల్దార్ హేమ



నవతెలంగాణ-చిట్యాల

సాంఘిక సంక్షేమ బాలికల వసతి గహాల్లో విద్యార్థిలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని తాసిల్దార్ హేమ సూచించారు. శుక్రవారం ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల(బాలికలు)ను సందర్శించి పాఠశాల స్టోర్ రూమ్, హాస్టల్ పరిసరాలు, రికార్డులు పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని అదేశించా రు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కేటీకే-8 ఇంక్లైన్ గనిని సింగరేణి జీఎం పరిశీలన



నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలో ఏర్పడ్డ కేటీకే-8 ఇంక్లైన్ గనిని శుక్రవారం జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా గనిలో జరుగుతున్న ఉత్పత్తి, భూగర్భ కార్యకలాపాలు, ఉద్యోగుల పనితీరు భద్రతా ప్రమాణాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం జీఎం రాజేశ్వర్ రెడ్డి స్వయంగా గనిలోకి వెళ్లి, అక్కడి పనులను పరిశీలించారు. ఉద్యోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గనిలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన మార్పులు, భద్రతా వ్యవస్థలు మరింత మెరుగుపర చడంపై అధికారులకి మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, మైన్ మేనేజర్లు. భానుప్రసాద్, రాంబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. గనిలో వివిధ విభాగాలను పరిశీలించి, ఉద్యోగుల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

హత్యాచారాల నిర్మూలణ అందరి బాధ్యత : తహసీల్దార్

నవతెలంగాణ-చిట్యాల

సమాజంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న హత్యాచారాలను నిర్మూలణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని తహసీల్దార్ హేమ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై శ్రవణ్ కుమార్‌తో కలిసి తహసీల్దార్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో సమానత్వం బాధ్యత పాటిస్తూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్‌కుమార్, పోలిస్, రెవెన్యూ సిబ్బంది, చింతకుంటరామయ్యపల్లి గ్రామ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

విద్యార్థులు తినే భోజనం రుచిగా ఉండాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజనం రుచిగా ఉండాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జనగామ మండలంలోని శామీర్‌పేట మైనారిటీ రెసిడెన్షి యల్‌స్కూల్‌ను, జనగామ మున్సిపాలిటీలోని అర్బన్ రెసిడెన్షియల్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ముందుగా హాజరు రిజిస్టర్‌ని పరిశీలించి పనిచేస్తు న్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట సరుకుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి వంటగదిని సందర్శించి కూరగాయలు, వంట సరుకులనుపరిశీలించారు. కోడి గుడ్లు సైజ్‌ను పరిశీలించారు. వంట సరుకులను ఎక్కువ కాలం నిల్వ చే యరాదని, తాజా సరుకులనే తెప్పించు కోవాలన్నారు. విద్యార్థుల భోజన శాలను, మరుగుదొడ్ల వినియోగాన్ని పరిశీలించారు. నిరంతరం వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. వంటశాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు.నాణ్యమైన సరుకులనే వినియోగించాలిఅని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపిడిఓ సంపత్‌కుమార్, రెసిడెన్షియల్ స్కూల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- బాలికల గురుకుల పాఠశాల తనిఖీలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల కు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలను, వంటలను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణకు సరిపడా నీరు అందించడం లేదని, నివారణ చర్యలు చేపట్టి సమస్యను సరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థినిల పట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించరాదని, విద్య పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థిని పట్ల దురుసుగా ప్రవర్తించరాదని తెలిపారు. విద్యార్థినిలకు అర్థమయ్యే తరహాలో విద్యను బోధించాలని సూచించారు. తమదైన శైలిలో విద్యార్థునిలకు ఉపాధ్యాయులు విద్యను బోధించాలి తప్ప, వారిని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేయకూడదని సూచించారు.

పదవ తరగతి విద్యార్థినిలు పది పరీక్షల్లో పదికి పది సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు. గురుకుల పాఠశాల నిర్వహణలో లోపాలను సరిదిద్దుకోవాలని ఆదేశించారు. విద్యార్థినిలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆ దిశగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థినీలను ప్రోత్సహించాలని సూచించారు. వ్యాధులతోపాటు దోమల నివారణకు పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. విద్యార్థినిలకు ఆహారం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉన్న సహించబోనని హెచ్చరించారు. గురుకుల పాఠశాల నిర్వహణలో మార్పులు రావాలని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. తప్పులు పునరావతం కాకుండా చూసుకోవాలని అన్నారు. గురుకుల పాఠశాలల నిర్వహణ పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఏఎంసీ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరా జా స్వరూప, జలగం కుమార్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య కారు పోతుల శ్రీనివాస్, నాయకులు కామారపు సునీల్, నారగోని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


దాతల సహకారంతో గోశాల నిర్మాణం



నవతెలంగాణ-పాలకుర్తి

దాతల సహకారంతో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో గోశాలను నిర్మిస్తున్నామని ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య తెలిపారు. శుక్రవారం సోమన్న ఆలయంలో హైదరాబాద్ క చెందిన దోర్నాల గోపయ్య జ్ఞాపకార్థం దోర్నాల సోమేశ్వరి, దోర్నాల శివప్రసాద్, ప్రగతి, చైత్రిక లు గోశాల నిర్మాణానికి రూ.12 లక్షలు ఆలయానికి విరాళంగా ప్రకటించడంతో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు ఆవులను, కోడెలను అందజేసి మొక్కులను తీర్చుకుంటారని, వాటికి గోశాల లేక ఇబ్బందులు పడడంతో దాతలు గోశాల నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. గోశాలను త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ మత్తగజం నాగరాజు శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-లింగాలఘణపురం

పామ్ ఆయిల్ సాగు విస్తీర్ణం పెంచడం లో భాగం గా జిల్లా ఉద్యాన శాఖ అదికారి శ్రీధర్ రైతులకు మండలంలోని బండ్లగూడెం రైతువేదికలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫామ్ ఆయిల్ విస్తీర్ణం పెంచడానికి సబ్సిడీ లో మొక్కలు అందిస్తుంది, అలానే పంట వచ్చిన తర్వాత పంట కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ జిల్లా ఇంచార్జి శంకర్, మండల వ్యవసాయ అధికారి, వెంకటేశ్వర్లు ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, ఏఈవోలు స్పందన, వెన్నెల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ పాఠశాలల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం మం డల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంట తీరును పరిశీలించి అనం తరం ఎమ్మార్సీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాలని అన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ స్థలం పరిశీలన



నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలో నీ కొనాయిచలం గ్రామ రెవెన్యూ పరిధిలోని 21ఎకరాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ స్థలాన్ని శుక్రవారం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న పరిశీలించారు. మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కాంప్లెక్స్ నిర్మించినట్లు తెలియజేశారు. అత్యాధునిక వసతులతో, కార్పొరేట్ స్థాయి హంగులతో ఏర్పాటు కాబోతుందని అన్నారు. రూ.200కోట్లతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు వివరించారు.

స్థలానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, డిజైన్, ల్యాండ్ లేవలింగ్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, మండల, గ్రామప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, మధ్యాహ్న భోజనం, సీఎంకప్‌పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అన్ని మండల కార్యాలయాల్లో ప్రభుత్వ లోగో ఏర్పాటు చేసుకోవాలని, అన్ని కార్యాలయాలు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆయా శాఖల వారీగా విజయగాధలను ఇవ్వాలని సూచించారు. అలాగే డిసెంబర్ 7,8,9వ తేదీల్లో గ్రామస్థాయిలో, 10, 11వ తేదీల్లో మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించాలని, ఆ తదుపరి నెగ్గిన ఆటగాళ్లను రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఈ మేరకు పాఠశాలల పీఈటీల సహకారంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. అదే విధంగా మండల స్థాయిలో ఆహార భద్రత పర్యవేక్షణ కమిటీలను నియమించామని, ఈ కమిటీలో ఎంఈఓ, పాఠశాల హెడ్ మాస్టర్, ఎంపిడిఓ, తహసీల్దార్ ఉంటారని, వీరు నిత్యం జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు అందించే ఆహారం పట్ల నాణ్యతతో పాటు పరిమాణం కూడా పరీక్షించాలన్నారు. ప్రథమంగా గుడ్లు, పప్పులు, మెనూ ప్రకారం అందించేలా చూడాలన్నారు. వంట గది, వంట పరిసరాలు, భోజన గది పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించేలా చూడాలని, ఎక్కడైనా మరుగుదొడ్లు, మూత్రశాలలు, సెప్టిక్ ట్యాంక్ లు మరమ్మతులకు ఉంటే వాటి పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని, మెనూ,స్టాక్ రిజిస్టర్‌లను తప్పని సరిగా తనిఖీ చేయాలని, సరుకుల విషయంలో ఎంత ఉంది, ఎంత ఉపయో గించారు, ఎంతమిగులు ఉందనే అంశాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్ జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఏంఈఓలు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రత్యేక చొరవ

- డిసెంబర్ 15 తర్వాత పనులు ప్రారంభం
- కలెక్టర్‌తో స్థల పరిశీలన... సూచనలు
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, పలు అభివృద్ధి పనుల మంజూరీ అందించారని మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషాషేక్, సంబధిత శాఖల అధికారులతో కలిసి వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ , డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీఓ డీఎస్.వెంకన్న అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. ఇటీవల మంజూరైన అభివృద్ధి పనులు అరింటికి పరిపాలన అనుమతులు వచ్చాయని తెలిపారు. డిసెంబర్ 15లోపు టెండర్లు పూర్తి చేయాలని, చివరి వారంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసుకుందామని అన్నారు. నియోజకవర్గాన్ని అభివద్ధిలో అగ్రగామిగా నిలపడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నానని స్పష్టతనిచ్చారు.

మండల కేంద్రంలో నిర్మించనున్న వందపడకల ఆసుపత్రి, జఫర్ ఘడ్ మండలం కొనాయిచలంలో నిర్మించబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, స్టేషన్‌ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణంతో నియోజక వర్గపు రూపు రేఖలు మారనున్నట్లు చెప్పారు. ఆసుపత్రి నిర్మాణంలో వసతులు ఉండేలా డిజైన్ చేయాలని, నేషనల్ హైవే నుండి అస్పత్రికి వెళ్లే రోడ్డు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజి, రహదారి లైటింగ్ తోసహా ప్రతిపాదనలు చేయాలని, అధికారులకు సూచించారు. డిగ్రీ కళాశాలకు స్థల సేకరణ చేస్తూనే, వచ్చే విద్యా సంవత్సరం నుండే డిగ్రీ కళాశాల ప్రారంభించాలని, తాత్కాలిక భవన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి కుడిపక్కన స్థలంలో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం, ఎడమ పక్కన పశువైద్యశాల నిర్మాణానికి సాధ్యాసాధ్యలను పరిశీలించాలని, 132/33కేవి సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం, మరో మూడు సబ్‌స్టేషన్ల నిర్మాణానికి సంబందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుంచి నవాబ్ పేట రిజర్వాయర్ ప్రధానకెనాల్ మరమ్మత్తులు, సీసీలైనింగ్ కోసం రూ. 148.76 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీఓ జారీచేసిందని, తద్వారా లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్‌ఘనపూర్, జఫర్‌గడ్ మండలాల రైతులకు రెండు పంటలకు సాగు నీరు వస్తుందన్నారు. గత పదేండ్ల కాలంలో అధికారంలో ఉన్న కొందరు అధికారులను నిందించే ప్రయత్నం చేస్తు న్నారని, కలెక్టర్ స్థాయి అధికారులను నిందించడం దుర్మార్గమన్నారు. వరిధాన్యం దిగుబడి, కొనుగోలు రాష్ట్రంలో అత్యధికంగా మన జిల్లాలో జరిగిందన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమతో పాటుగా సన్నాలకు బోనస్ జమచేయడం జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ పనితీరుకు నిదర్శనమన్నారు.

ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, డీపీఓ స్వరూప, ఆర్ అండ్ బీ, ఎన్పీడిసిఎల్, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్ రావు, మామిడాల లింగారెడ్డి, పోగుల సారంగపాణి, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, నాగరబోయిన యాదగిరి, తెల్లాకుల రామకృష్ణ, కొలిపాక సతీష్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్పంచ్‌లను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి

- చెక్కుల పంపిణీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఏఎంసి చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి త కలిసి అర్హులైన పేదలకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయంఅన్నారు. గ్రామాల్లో ఇతర పార్టీ సర్పంచులను గెలిపిస్తే అభివృద్ధికి అడ్డుపడతారని, నిరంతరం ప్రభుత్వాన్ని విమర్శించడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరూ లబ్ధిపొందుతున్నారన్నారు. గత పదిహేళ్లుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందడమే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందపడతారని తెలిపారు. అవినీతి, అక్రమాలను రూపుమాపేందుకే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన పేదల కల సహకారం అయ్యేందుకు పాలకుర్తి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అదనంగా మరో 1500 ఇండ్లు మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. పాలకుర్తి మండలంలో 87 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించామని, పాలకుర్తి నియోజకవర్గంలో రూ.1.31 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామని తెలిపారు. పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా నేడు మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో రైతు పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ధారావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జలగం కుమార్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, బండిపెల్లి మనమ్మ, లావుడియా భాస్కర్ నాయక్, గాదపాక భాస్కర్, మాదాసు హరీష్, బైకానీ ఐలేష్, నాయకులు పెనుగొండ రమేష్, కామారపు సునీల్, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలం కొన్నేగ్రామంలో ముచ్చంతల సత్తెమ్మ అనారో గ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి కుటుంబానికి ఎల్లవేళలాతోడుంటానని చెప్పి వారికి రూ.5వేలు కోడూరు శివకుమార్‌గౌడ్ అందించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు ఉమ్మెత్త అనంతరెడ్డి, వంచ లింగారెడ్డి, చల్ల మైపాల్ రెడ్డి, చెరుకు కృష్టారెడ్డి, ఓరుగంటి ఐలయ్య , పుప్పాల మహేష్, కర్రె సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-లింగాలఘణపురం

ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో జలంధర్ రెడ్డి శుక్రవారం సందర్శించి పరిశీలించారు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల వసతి గహం సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేరని పరిశీలించారు పాఠశాలల్లోని వంటగదిలను నిల్వ ఉన్న వంట సామాగ్రిని పరిశీలించారు వీరి వెంట ఎంపీడీవో సూపరిటెండెంట్ సీతారామ నాయుడు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

రైతు పండుగకు జిల్లా నుంచి 150 మంది రైతులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని ఆమిస్తాన్‌పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న రైతు పండుగ కార్యక్రమానికి జనగామ జిల్లా నుండి 150 మంది ప్రగతిశీల రైతులను బస్సుల ద్వారా తీసుకెళ్లేం దుకు ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ శుక్రవారం తెలిపారు. ఈ రైతు పండుగ కార్యక్రమంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించుట కోసం ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారన్నారు. అదే విధంగా జిల్లాలోని 12 రైతు వేదికల్లో దశ్య శ్రవణ మాధ్యమం ద్వారారైతులు వీక్షించేందుకు ఏర్పాట్లు చేశామని, జిల్లాలోని రైతులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి

- తొర్రూరు సొసైటీ చైర్మన్ మైసి రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సందర్భంగా నిర్వహించే రైతు పండుగను విజయవంతం చేయాలని తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. మూడు రోజుల రైతు పండుగ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మండలంలోని తొర్రూరులో రైతులకు ప్రజా పాలన పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మైసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర కల్పించాలని ధృఢ సంకల్పంతో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రైతు పండించిన సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 బోనస్ ను రైతుల ఖాతాల్లో జమ చేసి రైతులకు అండగా నిలిచాడని తెలిపారు. రైతులకు గతప్రభుత్వం చేయని సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకొని ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపాడని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ రైతులకు వరంగా మారిందని తెలిపారు. 500 బోనస్ అందించడంతో రైతు కళ్ళలో ఆనందాన్ని చూస్తున్నామని తెలిపారు.

గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అనేక ఇబ్బందులు పడేవారని, తాలు పేరుతో మిల్లర్లు రైతుల ధాన్యాన్ని కోతలు పెట్టే వారిని తెలిపారు. ఒక్కో రైతుకు 5నుండి 10గంటల వరకు నష్టపరిహారం పేరుతో కోతలు విధించేవారు అని అన్నారు. నేడు ఎలాంటి కటింగులు లేవని, రైతులు ధైర్యంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారని తెలిపారు. లబ్ధి పొందిన రైతులందరూ ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నేడు మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరిగే రాష్ట్ర రైతు పండుగను విజయవంతం చేయాలని రైతులను కోరారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్, రైతులు ఐలేని లక్ష్మయ్య, చిలువేరు సంపత్, సొసైటీ అకౌంటెంట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- రూ. 2లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని సమిలిగొండ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో శుక్రవారం ఓ ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడు బోనగిరి సాంబరాజు పని నిమిత్తం, తన భార్య అపర్ణ వ్యవసాయ పనులకు, పిల్లలు పాఠశాలకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న సామాన్లు, వస్తువులు, ఆరు క్వింటాల బియ్యం, పత్తి, దుస్తులు, బీరువాలోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్థులు గమనించి సమాచారమివ్వగా స్థానికుల సాయంతో నీటితో మంటలను చల్లార్చారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో సాంబరాజు కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపిటిసి రజాక్‌యాదవ్, గ్రామస్థులు కోరారు. మాజీ ఎంపిటిసి రజాక్, రూ.5వేల ఆర్థికసాయం అందించారు. సమాచారం అందుకున్న పోలీసు,రెవెన్యూఅధికారులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

ఉనికి కోసమే దీక్షాదివస్ కార్యక్రమాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే దీక్ష దివాస్ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నారని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగ రావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు ఎన్ని తపస్సులు చేసినా ప్రజలు నమ్మరు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి తెలంగాణలో ఉన్న ప్రజలు, ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పోరాటం చేసి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియమ్మతో మాట్లాడి తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే నా పోరాటంతోనే తెలంగాణ వచ్చిందని ప్రజలకు చెప్పి మోసగించి ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పిన, మళ్లీ జరిగిన ఎంపి ఎన్నికలలో ఒక్క సీటు కూడా గెలుచుకో లేకపోయినా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని దీక్షలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేశారని అన్నారు.

రుణమాఫీ చేస్తానని చెప్పి, చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇంకా కొంతమందికి రుణమాఫీ రానున్న రోజుల్లో పూర్తి చేస్తుందని, ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం సాధ్యమని అన్నారు.






గీత కార్మికుల ఉపాధికై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ

నవతెలంగాణ-కురవి

రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ అన్నారు. శుక్రవారం చింతపల్లిలోని జీహెచ్ గార్డెన్ లో జరిగిన మహబూబాబాద్ జిల్లా సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా తెలంగాణలో 10 ఏళ్ల ప్రయాణం కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై జిల్లా సదస్సు యమగాని వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా, తాటి, ఈత, ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రకృతి పానీయం స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేయాలని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రూ.8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని అందుకు సంబంధించిన మిషనరీ నిర్మాణం చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సుప్రజ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తి ప్రమాదకరమైందని అయినా బతుకుతెరువు కోసం వృత్తి చేస్తున్నారన్నారు. దీనిని ఆధునీకరించి గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించే ఆలోచన ప్రభుత్వం చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని, నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వివేక్ కిసాన్ పనివార్ సీఈవో మాట్లాడుతూ గీత కార్మికులకున్న సమస్యలను తన వంతుగా పరిష్కారం చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సాధుల శ్రీనివాస్, గునిగంటి రాజన్న, గునిగంటి మోహన్ కొంపెల్లి వెంకటేష్‌గౌడ్, సీహెచ్.శ్రీనివాస్, వెంకన్న, బాలగాని నవీన్, పోలిశెట్టి రామనాథం, మడికంటి నరసయ్య, బబ్బురి ఉప్పలయ్య, పానుగంటి వీరస్వామి, మోగుళ్ల యాకన్న, గుదే వెంకన్న, శీలం, సత్యనారాయణతండా, రాములు దొనికెన్ని రామన్నరెడ్డి, మల్ల శ్రీనివాస్, గునిగంటి మల్లయ్య, జేరిపోతుల రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగస్వాములు కండి

మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో రైతులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు భాగస్వాములై విజయవంతం చేయాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28 29 30 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అమిస్తాపూర్‌లో నిర్వహించే రైతు పండగ మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నాంని, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి, బోనస్ అందించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ ఆవరణలో రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. గిట్టుబాటు ధర, సన్న రకాలకు రూ.500 బోనస్ అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎస్.నిరంజన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, బానోతు గోపాల్, కాలేరు మల్లేశం, గుగులోతు భాస్కర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సభలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతు పండగ విజయోత్సవ కార్యక్రమాలు చేయడం కోసం రైతు పండుగలాగా జరుపుకోవాలని, ప్రజా ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయం రూ.7600 కోట్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కి రూ.10వేల కోట్లు, ధాన్యం కొనుగోలుకు రూ.10500 కోట్లు, వరదల వల్ల పంట నష్టానికి రూ.10వేల కోట్లు, రూ.500 బోనస్‌తో రైతుని ఆదుకునే ప్రయత్నాలు చేస్తుందని, . దీంతోపాటు రాబోయే రోజుల్లో పంట రుణ మాఫీ పూర్తి చేస్తుందని తెలిపారు. రైతు పండుగ సందర్భంగా రైతు సంఘాల నాయకులను రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతులకు మంచి భోజనాన్ని ఏర్పాటు చేసి రైతు పండుగవిజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలుమల్లు, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, ఓలం రమేష్, కాకి విజయ, మదన్‌మోహన్, మధు, రైతు సంఘ నాయకులు పోలేపల్లి చెన్నారెడ్డి, బొబ్బల యాకూబ్ రెడ్డి, సంకేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల సుధాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, మ్యాశ్చర్ వచ్చిన తరువాతనే కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలఅన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నరకం, దొడ్డు రకం, వేరు వేరుగా విభజించి కొనుగోలు చేయాలని, కేంద్రంలో మౌళిక వసతులు టాయిలెట్స్, విద్యుత్, సరఫరా రైతులకు తాగునీరు అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, తరలించే క్రమంలో లారీలను హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గన్నీ సంచులు, టార్పాలిన్స్, ప్యాడీ క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రైతు యొక్క వివరాలు ఓపీ ఎంఎస్ ఆన్‌లైన విధానంలో ఎంట్రీ చేయాలని, తద్వారా రైతులకు వెంటనే డబ్బులు పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులకు అందించే సేవలలో ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సంబంధిత సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పెద్దవంగర విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీరామ్ కార్తీక్, నానబాల అర్జిత్‌లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో బుధారపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 22 మహబూబాబాద్ జిల్లా జరిగిన జిల్లా స్థాయి 600 మీటర్ల, 100 మీటర్ల పరుగుల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ 1, 2 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కంచర్ల ప్రభాకర్‌ను ఎంఈవో, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం(నేడు) జరిగే ప్రభుత్వ పాఠశాల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, పీడీ ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నాగరాజులు అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో రోజు ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందకపోవడం వల్ల పేద పిల్లల ప్రాణాలు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు గూగుల్ సూర్యప్రకాష్, సింహాద్రి. మహేష్, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్ధానాల మేరకు రైతులు మహిళలకు ప్రాధాన్యత..

ప్రజాపాలన విజయోత్సవ సభలో మంత్రి సీతక్క

నవతెలంగాణ-కొత్తగూడ



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాల మేరకు రైతులు, మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో నిర్వహించారు. ఈవేడుకలకు మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన వాగ్ధానాల మేరకు రైతులకు, మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. ఏకకాలంలో రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, మరికొన్ని రోజుల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, మహిళా సంక్షేమ పథకాలు, వడ్డీ లేని రుణాలు, పాకాల నుండి కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలకు రెండు పంటలు పండుటకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని, గత కొన్ని ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు కూడా హక్కుపత్రాలు కల్పించి ప్రభుత్వపరంగా రైతు భరోసా, రైతుబంధు, బ్యాంకులలో రుణాలు అతి త్వరలో అందిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు బ్లాక్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలని మంత్రి సీతక్కకు వినతి..

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచే స్తున్నటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయుటకై చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్కను గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ తరపున కొత్తగూడలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా 2024 డీఎస్సీ ద్వారా నియమకమై ఎంపీపీఎస్ పులసంవారి గుంపులో విధులు నిర్వర్తిస్తూ ఒక నెల వేతనం కూడా తీసుకో కుండానే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సంద్రఉపేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షులు వాసం వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గుగులోత్ శంకర్‌నాయక్, ఉపాధ్యక్షులు పూనెం పూర్ణచంద్రరావు, కార్యదర్శులు సుంచ సారయ్య, గుగులోతు రాజేందంలు పాల్గొన్నారు.



జీపీ సిబ్బంది వేతనాలు చెల్లించాలని మంత్రి సీతక్కకు టీయూసీఐ వినతి

మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామ సిబ్బంది వేతనాలను వెంటనే విడుదల చేయాలని ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) అనుబంధ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి ధనసరి సీతక్కకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా టీయూసీఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు రాకపోవడంతో అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామపంచాయతీలలో డబ్బులు వచ్చినప్పటికీ కార్యదర్శులు చెక్కులు పంపించినా సిబ్బంది ఖాతాలో జమ కావడం లేదన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత మంత్రి చొరవ చూపి పెండింగ్‌లో ఉన్న వేతనాలతో పాటు ప్రతినెలా వేతనాలు సక్రమంగా అందించి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు మిడతపల్లి రవి, చింత సంజీవ, చింత యాకయ్య, ఎర్ర రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

బోనస్‌ను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం అన్నారం గ్రామంలో కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుభ్రపరచిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ క్వింటా రూ.500 పొందగలరని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు సింగిల్‌విండ్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, ధనసరి సింగిల్ విండోవైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, తహసిల్దార్ ఎర్రయ్య, ఎంపీడీవో క్రాంతి, ఏవో వెంకన్న, సీఈఓ వెంకటాచలం, బండారు వెంకన్న, దస్రు నాయక్, కదిరే సురేందర్, బండారు దయాకర్, పృథ్వీ వాసు తదితరులు పాల్గొన్నారు.



మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని టీఎస్ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో ఎమ్మెల్యే మురళీనాయక్ ఆకస్మిక తనిఖీ చేసి విద్యా ర్థులతో సమయం కేటాయించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని, ఫుడ్ పాయిజనింగ్ జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఏమైనా సమస్యలు వస్తే కఠిన చర్యలు తీసుకో బడుతాయని హెచ్చరించారు. ఆయన వెంట కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, నాయకులు బండారు దయా కర్, గండి శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.



నిరుపేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..



ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రూ.56లక్షల 42, వేల 500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-తొర్రూరు

ప్రమాదవశాత్తు ప్రమాదాల బారినపడి మెరుగైన చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణం, రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాల్లోని 163 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన సుమారు రూ.56లక్షల 42, వేల 500 విలువగల చెక్కులను శుక్రవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలుఅందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని, అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రజలందరికీ సీఎం ఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు, నాయకులకు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యానాయక్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్‌రెడ్డి, ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గణితాన్ని ఇష్టంతో నేర్చుకోవాలి..

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

చిన్నతనం నుంచే విద్యార్థులు గణితం పట్ల ఆసక్తితో నేర్చుకొని జీవితంలో పైకి ఎదగాలని, మంచి స్థానంలో ఉండి మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో తొర్రూర్ మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష టీఎంఎఫ్ తొర్రూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈపోటీలలో మండలంలోని 14 పాఠశాలల విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం జెడ్పి విభాగంలో సీహెచ్.హేమంత్‌కుమార్, జడ్పీఎస్ఎస్ చెర్లపాలెం ప్రథమ బహుమతి, ఎస్.హర్షిత్ జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ ద్వితీయ బహుమతి, ఎన్.శ్రావణి, జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ తృతీయ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. తెలుగు మీడియం విభాగంలో కస్తూరిబా పాఠశాల విద్యార్థులు అనుషా, సుహాని, అఖిల ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు పొందగా, రెసిడెన్షియల్ విభాగంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థిని త్రివేణి ప్రథమ స్థానం, పి.సహస్ర ద్వితీయ స్థానం, వి.జాహ్నవి, శ్రీజ్యోతి తృతీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లక్ష్మీనారాయణ, టీఎంఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది లింగమూర్తి, టీఎంఎఫ్ ప్రధాన కార్యదర్శి జేవీరాం, కోశాధికారి సీహెచ్.కవిత, గణిత ఉపాధ్యాయులు అశోక్, జావేద్, షహనాజ్ బేగం, నాగమల్లయ్య, రవీందర్, పి. నాగలక్ష్మి, హారిక, గీతలు పాల్గొన్నారు.



హార్వెస్టర్ కింద పడి.. ఆపరేటర్ మృతి..

తమిళనాడు రాష్ట్ర వాసిగా గుర్తింపు

రాత్రి సమయంలో వరికోత కోస్తుండగా ఘటన

బంధువులు వచ్చేంతవరకు మార్చురీలోనే మృతదేహం.

నవతెలంగాణ-మరిపెడ



హర్వెస్టర్ (వరికోత మిషన్) టైర్ల కింద పడి మరో ఆపరేటర్ మృతి చెందాడు. మృతుడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గుండెపుడి గ్రామానికి చెందిన పసునూటి హరీష్‌రెడ్డి అనే వ్యక్తికి హర్వెస్టర్ నడపడానికి తమిళనాడు రాష్ట్రం మధురై జిల్లా కుమ్మకోణం గ్రామానికి చెందిన రాజు, సత్తిరాజు అనే ఇద్దరు ఆపరేటర్లను రప్పించుకొని పనిలో పెట్టుకున్నాడు. ఈక్రమంలో రాజు అనే ఆపరేటర్ హర్వెస్టర్ వరి కోత మిషన్‌తో గ్రామానికి చెందిన అంగడి రాములు వరిపొలం కోస్తుండగా, మరో ఆపరేటర్ సత్తిరాజు (40) అక్కడే సమీపంలో నిద్రిస్తున్నాడు. ఈ నేపథ్యంలో వరికోత మిషన్ టైర్లు నిద్రలో ఉన్న సత్తిరాజు తలమీదుగా ఎక్కింది. దీంతో సత్తిరాజు అక్కడి అక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి మరిపెడ పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికికి తరలించారు. మృతికి కారణమైన ఆపరేటర్ పరారయ్యాడు. హర్వెస్టర్ ఓనర్ నిర్లక్ష్యం రాత్రి సమయంలో పొద్దుపోయే వరకు వరికోతలు చేపట్టడం మూలంగానే ఈ ఘటన జరిగినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మృతిని తరపున ఎవరులేకపోవడంతో తమిళనాడు రాష్ట్రం నుంచి బంధువులు వచ్చేంతవరకు మహబూబాబాద్ మార్చరీలో మత దేహాన్ని ఉంచారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది. కాగా ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి ఎస్సై సంతోష్ కుమార్ చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిద్ర లేక అలసిపోయిన డ్రైవర్..

వరి కోత మిషన్ (హర్వెస్టర్) సాయంత్రం ఐదు దాటితే నడపకూడదని నిబంధనలు ఉన్నా దానిని తుంగలో తొక్కి యజమాన్యం వ్యక్తిగత లాభాల కోసం డ్రైవర్ల చేత రాత్రిపగలు తేడా లేకుండా డ్రైవర్లతో పని చేయించడం వల్ల అలసటకు గురవుతున్నట్లు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక రైతులు డ్రైవర్లకు మర్యాదపూర్వకంగా మద్యం అలవాటు చేయడంతో ఈప్రమాదాలు తరచుగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. గత సంవత్సరం మండలంలోని గాలివారి గూడెం గ్రామంలో హర్వెస్టర్ కింద పడి గిరిజన రైతు మృతి చెందగా గురువారం రాత్రి గుండెపూడిలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన హర్వెస్టర్ రిలీవర్ డ్రైవర్ మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. ఇంటికి పోతావని డ్యూటీ దిగిన డ్రైవర్ గురువారం రాత్రి ప్రమాదం జరుగగా హర్వెస్టర్ ఓనర్ నిర్లక్ష్యం ఉన్నట్లు తెలిసింది. నిద్ర లేకపోవడంతో మిషన్ దగ్గరే పొలంలో గడ్డిపై పండుకున్న డ్రైవర్‌పై కోత మిషన్ రీవర్స్‌లో చక్రాల కింద నలిగిపోయినట్లు స్థానికులు తెలిపారు. బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకొని వచ్చిన హర్వెస్టర్ డ్రైవర్లకు రక్షణ లేకుండా పోతున్న పరిస్థితి నెలకొంది.

విద్యుత్ అంతరాయంతో కస్నతండా రైతుల ఇబ్బందులు

15 రోజుల నుండి ఎండిపోతున్న నార్లు

అధికారులు విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



గత 15 రోజులుగా విద్యుత్ అంతరాయంతో మండలంలోని కంఠాయపాలెం గ్రామ శివారు కస్న తండా రైతులు ఇబ్బందులు పడుతూ రబీ సీజన్‌లో పోసుకున్న నార్లు ఎండిపోతున్నాయి. దీంతో లైన్‌మెన్, విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు స్థానిక రైతులు విద్యుత్ శాఖ అధికారి డీఈకి ఫిర్యాదు చేయగా స్థానిక లైన్‌మెన్ నిర్లక్ష్యంతో ఫోన్ చేస్తే పొంతన లేని సమాధానాలతో కాలం వెళ్లదీయడం తప్ప కనెక్షన్ ఇవ్వడం లేదని, నార్లు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నట్లు తండా శివారులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద 15 నుండి 20 ఎకరాల సాగు భూమి ఉందని, వరికోసిన తర్వాత నార్లు పోసి విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటార్లు నడవక, నీరు అందక ఎండిపోతుందని, మళ్లీ విత్తనాల కోసం వేల రూపాయల పెట్టుబడి అవుతుందని, నార్లు ఎండిపోవడంతో మళ్లీ విత్తన వడ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు నిర్లక్ష్యం సమాధానం చెప్పటమే కాకుండా పై అధికారులకు చెప్పావు కదా వాళ్లతోనే పనిచేయించుకోండి అని రైతులకు నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నాడని ఉన్నతాధికారులు స్పందించి కంఠాయపాలెం గ్రామంలో రైతుల ఇబ్బందులు పడకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు నరసింహ, మురళీ, దేవేందర్, భాస్కర్, కమలలు కోరారు.

నగదు బదిలీ హామీని అమలు చేయాలి: జీఎంపీఎస్

వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-గార్ల/డోర్నకల్:



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు గొల్ల కురుమలకు గొర్రెల కోసం ఇచ్చిన రూ.రెండు లక్షల నగదు బదిలీ హామీని వెంటనే అమలు చేయాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు ఇమ్మడి గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెల, మేకల పెంపకం దార్ల సమస్యలను పరిష్కరించాలని డోర్నకల్ తహసీల్దార్‌కు శుక్రవారం గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం(జీఎంపీఎస్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మార్వో పలు రకాలైన డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు దాసరి మల్లేశం, జక్కుల వెంకటేశ్వర్లు, సీతారాములు, వీరన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చిట్యాల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-పెద్దవంగర:



రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఆర్రోజు విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం అయన మండల విలేకరులతో మాట్లాడారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 8,9,10 తరగతి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 28న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్, టాలెంట్ టెస్ట్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆర్.లోకేష్, ఆర్.రవి, కీర్తన్‌లు సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. . డిసెంబర్ 14, 15 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ థృక్పథాన్ని పెంపొందించేందుకు ఈటాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడతాయని తెలిపారు.



సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభల

దృశ్యమాలిక













నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
7
శనివారం నవంబర్ 30, 2024
www.navatelangana.com

విద్యార్థులకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్స్ పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయ విద్యార్థులకు శుక్రవారం రోటరీ క్లబ్ వరంగల్ శాఖ వెనిశెట్టి సత్యనారాయణ జ్ఞాపకార్థం కొండూరు శివప్రసాద్ సహ కారంతో 150మంది విద్యార్థులకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి కేజీబీవీ స్పెషల్ ఆఫీ సర్ నజియా సుల్తానా అధ్యక్షత వహించగా ఎంఈవో గాయపు లింగారెడ్డి, వరంగల్ రోటరీ క్లబ్ శాఖ సెక్రటరీ వెనిశెట్టి వేణుగోపాల్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతస్థాయిలో స్థిరపడాలని, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. కార్య క్రమంలో రోటరీక్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ దీకొండ నరసింహారావు, ప్రెసిడెంట్ ఎలెక్టు కొండూరి శివప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ శ్రీకాంత్, రమేష్, వెనిశెట్టి నళిని-నారాయణ, సిసిఒ గారే జయరాజ్, కేజీబీవీ సిఆర్టి లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



డిసెంబర్ 1న మాలల సింహగర్జన

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాలలపై జరుగుతున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరుగుతున్న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రేటర్ వరంగల్ కన్వీనర్ పనికల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద ముడుసు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన సింహ గర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి పనికల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. శాస్త్రీయబద్ధంగా వెనకబాటుకు సంబంధించిన గణాంకాలు లేకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని, ఈవిషయాన్ని ప్రభుత్వాలు గ్రహించకపోతే మాల జాతి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం ముడుసు నరసింహ మాట్లాడుతూ మాలల ఐక్యతను మరింత శక్తివంతం చేసేందుకు సింహ గర్జన బహిరంగ సభ తోడ్పడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రేటర్ వరంగల్ కోఆర్డినేటర్ పొన్నగంటి లక్ష్మీనారాయణ నాయకులు సాదు కుమారస్వామి, కాలేశ్వరం రామన్న, తరాల కుమార్, అంకేశ్వరపు సతీష్, మద్దెల నర్సయ్య, ఈదుల చంద్రమౌళి, రెడ్డి కొమురయ్య, తరాల రామచందర్, మద్దెల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

దీక్ష దివాస్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-పర్వతగిరి

హన్మకొండలోని నాని గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన కేసీఆర్ దీక్ష దివాస్ కార్యక్రమానికి పర్వతగిరి మండలం నుండి బీ ఆర్ ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అమరణ దీక్ష ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఈ దీక్ష దివాస్ కు తరలివెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ యుగేందర్‌రావు, మాజీ సర్పంచ్‌లు చింతపట్ల సోమేశ్వర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, తౌటి దేవేందర్, సుష్మా మహేష్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, సూర రమేష్, మోహన్‌రావు, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి సదానందం, యూత్ నాయకులు బొట్ల శ్రీకాంత్, చిన్నపెల్లి అజయ్ మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పీఆర్‌టియు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్‌టియు టిఎస్ అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం 100మంది ఓటర్ల ఇండ్లకు వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డితో పాటు పర్వతగిరి మండల పీఆర్‌టియు అధ్యక్షులు భూక్య రాములు ,ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు పాక కుమారస్వామి, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ల వివక్ష తగదు : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-వర్ధన్నపేట

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లేకుండా కార్యక్రమం నిర్వహించడం సబబు కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపట్ల అంజయ్య, కార్యదర్శి ఈదెల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తగా గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నియమిస్తే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీలో మార్కెట్ చైర్మన్‌కు సమాచారం ఇవ్వకుండా వివక్ష చూపడం పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ప్రోటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని, కొందరు కాంగ్రెస్ నాయకులు వివక్ష చూపడం తగదన్నారు.

సీఎం కప్‌ను విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్స్‌లో సీఎం కప్-2024 నిర్వహణపై అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్‌ను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల (డిసెంబర్) 7, 8వ తేదీల్లో గ్రామస్థాయిలో, 10నుండి 12వ వరకు మండలాల్లో, డిసెంబర్ 16నుండి 21వ వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్, యోగ, అథ్లెటిక్స్, పేరాగేమ్స్, ఖోఖో, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్, సైక్లింగ్, టేబుల్ టెన్నిస్, లాండ్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఆర్చెరీ, చెస్, జూడో, బేస్బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్స్, కరాటే, తైక్వాండో, హాకీ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, బాస్కెట్బాల్, స్విమ్మింగ్, షటింగ్, స్క్వాష్, బిలియర్డ్స్, షటింగ్ తదితర క్రీడల్లో షెడ్యూల్ ప్రకారం క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులను భాగ్యస్వాములు చేయాలని, నిష్పక్షపాతంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రంలో వరంగల్ జిల్లాను అగ్రగా మిగా నిలిచేలా చూడాలన్నారు. వరంగల్‌లోని ఓ సిటీ స్టేడియం, చింతల్ మైదానంలో, దేశాయిపేటలోని సీకేఎం కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో క్రీడాపోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, డీఎంహెచ్ఓ సాంబశివ రావు,డీవైఎస్ఓ సత్యవాణి, సీపీఓ కల్పన, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, జెడ్పీ సీఈవో రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాటాపూర్ హై స్కూల్‌కు సౌండ్ సిస్టం బహుకరణ

ఉపాధ్యాయ బృందాన్ని అభినందించిన ఎంఈఓ

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటా పూర్ జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్‌కు పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ.35వేల విలువచేసే సౌండ్ సిస్టంను జడ్.పి. హెచ్.ఎస్ కాటాపూర్ ప్రధానో పాధ్యా యులు బానాల సుధాకర్ ఆధ్వర్యంలో బహు కరించారు. దీనిని మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్‌పిహెచ్ఎస్ కాటాపూర్ ఉన్నత పాఠశాల అభివృద్దికి ఉపాధ్యాయ బృందం ఇంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం గొప్ప నిర్ణయం అన్నారు. దేశ భవిష్యత్తుని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని అన్నారు. పాఠశాల సమాజానికి ఓ చిన్న రూపం. పాఠశాల అనే చిన్న సమాజాన్ని తీర్చిదిద్ది తద్వారా దేశాభివృద్ధిలో ఒక ప్రత్యేకమైన పాత్ర పోషిస్తున్న వారు ఉపాధ్యాయులు అని అన్నారు. విద్యార్థుల శ్రేయస్సు ఆశయంగా అహర్నిశలు శ్రమిస్తూ అంకితభావం గల కాటాపూర్ జెడ్‌పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు అని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తుల సహకారం అందించాలని కోరారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాల అన్ని రంగాల్లో ఇంకా అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శక్రు నాయక్, అక్బర్ బాషా, జీవన్ లాల్ కోడూరు సమ్మయ్య, సామ్సన్, వెంకటేష్ సుతారి పాపారావు వ్యాయామ ఉపాధ్యాయులు విజయ గోరంట్ల రాజేష్ జయపాల్ మోహన్ శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అటవీ శాఖ సెక్షన్ అధికారి గుండెపోటుతో మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-తాడ్వాయి

అటవీ శాఖలో సెక్షన్ (ఎఫ్ ఎస్ ఓ) అధికారిగా పనిచేస్తున్న తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన వజ్జ లక్ష్మీనర్సు(61) శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో మతి చెందాడు. అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ అడవిని సంరక్షించి, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఆయన కషి చెప్పలేనిది. అనంతం. ఉన్నట్టుండి మధ్యాహ్నం గుండెపోటుతో మతి చెందడం అందరిని ఆశ్చర్యాని గురిచేసింది. అంతేకాకుండా ఇంకా నెలలు అయితే మార్చి నెలలో రిటైర్మెంట్ అయ్యేవాడు. తాడ్వాయి మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్ డబ్ల్యు ఓ విధులు నిర్వహిస్తున్న అతని భార్య లక్ష్మి ఆ సమయంలో ఇంట్లోనే ఉండి భర్త మతిని కళ్లారా చూసి, తన కండ్ల ముందే తన భర్త మతి చెందడం తట్టుకోలేక చలించిపోయింది. మతునికి ఇద్దరు కూతుళ్లు హైదరాబాదులో ఉన్నత చదువులు చదువుతున్నారు. సెక్షన్ ఆఫీసర్ లక్ష్మీనర్సు మతితో మండల కేంద్రంలో, ఎస్సీ కాలనీ, దాని పరిసర గ్రామాలు శోకసముద్రంలో మునిగాయి. సెక్షన్ ఆఫీసర్ మతితో వారి కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి, తోటి అటవీ శాఖ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సీఎన్జీ గ్యాస్ కోసం వచ్చి మత్యువు ఒడిలోకి భార్యాభర్తలు..

నవతెలంగాణ-డెస్క్

ఆటోలో సీఎన్జీ గ్యాస్ నింపుకోవడానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందిన ఘటన గీసుగొండ మండలంలోని పిడిఆర్ గార్డెన్ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై కుమార్ కథనం ప్రకారం.. ఉర్సు కరీంబాద్ చెందిన ఎండీ శుభాన్ (35) ఎండీ సమీన్(26) భార్యాభర్తలు ఉదయం చిట్టీ డబ్బులు కట్టేందుకు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇంటికి వెళ్లేందుకు బయలుదేరగా ఆటోలో గ్యాస్ అయిపోవడంతో గీసుకొండ మండలం దత్రుతండా సమీపంలోని సీఎన్జీ గ్యాస్ పంపు వద్దకి వచ్చి గ్యాస్ నింపుకొని తిరిగి కరీమాబాద్‌కు వెళుతున్నారు. ఈ క్రమంలో కొనయమాకుల వద్ద గల పిడిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వరంగల్ నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం ఆటోను ఢీకొట్టడంతో భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.టాటాఏసీ వాహనంపై కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కుమార్ తెలిపారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ-ఆత్మకూరు

అమ్మాయి అదృశ్యమైన సంఘటన మండలంలోని అక్కంపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. అక్కంపేట గ్రామానికి చెందిన రేగుల రవి అతని భార్య ఇరువురు శుక్రవారం ఉదయం పొలం పనుల నిమిత్తం వ్యవసాయ భూమి వద్దకు వెళ్లారు. వీరి చిన్న కూతురు రేగుల శివాని (18) మధ్యాహ్నం 12గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిందని తెలిసింది. అనుమానంతో ఊర్లో బంధువుల వద్ద వెతకగా ఎక్కడ ఆచూకీ తెలియరాలేదు. అదే గ్రామానికి చెందిన ముద్దం యువరాజ్ అనే తన కూతుర్ని తీసుకుపోయాడని అనుమానం ఉదని రేగుల రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

నవతెలంగాణ
8
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
శనివారం నవంబర్ 29, 2024

ఇంటి వద్దకే సీఎంఆర్‌ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించిన కల్యాణ లక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటివద్దకే వచ్చి ఇస్తున్నారు. శుక్రవారం మంత్రి వ్యక్తిగత ప్రభుత్వ సహాయకులు ఆకుల చెంద్రశేఖర్ కాటారం డివిజన్ లోని మల్హర్ రావు, కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, మండలాలకు 72 కల్యాణ లక్ష్మీ, 38 సిఎం ఆర్ఎఫ్ చెక్కులు మొత్తం 110 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని ఎడ్లపల్లి, కొయ్యూరు, వల్లెంకుంట, మల్లారం, తాడిచెర్ల గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను నేరుగా అందజేయడం జరిగిందన్నారు.

అధైర్య పడొద్దు బీఆర్‌ఎస్ అండగా ఉంటుంది

మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పంథకాని వెంకట్ రాజు తల్లి వెంకటమ్మ, పెద్దతూండ్ల గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ డైరక్టర్ జక్కుల లక్ష్మణ్ తల్లి బక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మండల నాయకుడు యాదగిరిరావు, నాగేశ్వర్‌రావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి అక్కినవెని సుమన్, మధుసుదన్ రావు, నారా రమేష్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలో శుక్రవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు, ఇంకెపల్లి, సురారం, మహదేవ పూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం కాళేశ్వరంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, మహదేవపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, సదుపాయాలను పరిశీలించారు. ఆహార నాణ్యత పాటించాలని సూచించారు. బియ్యం, సరుకులు నాణ్యత లోపిస్తే తక్షణమే తొలగించాలనిఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-టేకుమట్ల

మాజీ సర్పంచ్ మాదారపు శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ నాయకులతో కలిసి శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. గౌడ సామాజిక వర్గం నుంచి టేకుమట్ల గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికై సేవలందించిన వ్యక్తి మృతి చెందడం బాధాకరణమన్నారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గునిగంటి మహేందర్‌గౌడ్, టేకుమట్ల మాజీ సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి, పెరుమాండ్ల మొగిలిగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, మండల నాయకులు కోయల చిరంజీవి లస్మయ్య, రాజుగౌడ్ కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ళకు సందర్శకుల తాడికి

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా చివరి శుక్రవారం సందర్శకుల తాకిడి పెరిగింది. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు హారతి నిర్వహించారు.

అయ్యప్ప స్వాముల పూజలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోనీ శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద శుక్రవారం అయ్యప్ప స్వాములు గురు స్వాములు మామిళ్ళ కృష్ణ స్వామి, యామా సుధీర్, మోహన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం తిరుపతి స్వామి, తాళ్లపల్లి హర్షవర్ధన్ స్వామి, మార్క సాయి స్వామి, ధనరాజ్ స్వామి, రోహిత్ స్వామి, రాకేశ్ స్వామి, లావుడ్య వినోద్ స్వామి, స్వామి, భాస్కర్ స్వామి, రాజు స్వామి,దూలం శివ స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవి గౌడ్, ల్యాదల్ల సమ్మయ్యగౌడ్, మామిళ్ల వెంకటేశ్వర్లుగౌడ్, మార్క మొగిలి గౌడ్ పాల్గొన్నారు.

నిజ జీవితంలో గణిత శాస్త్రం ఉపయోగకరం

ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి

నవతెలంగాణ-చిట్యాల

గణిత శాస్త్రం విద్యార్థుల నిజజీవితంలో ఎంతో ఉపయోగమని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండలస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ గణిత ఫోరం ఆధ్వర్యంలో చిట్యాల మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. కన్వీనర్లుగా సాంబారు రామనారాయణ మోరిశెట్టి సుజాత వ్యవహరించగా రఘుపతి మాట్లాడారు. అనంతరం గణిత టాలెంట్ టెస్ట్ పేపర్ ను ఆవిష్కరించారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో నుండి 30 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోరిశెట్టి సుజాత రఘు రంజిత్ కుమార్, లక్ష్మీపతి మధు యోగానంద చారి కూచనపల్లి శ్రీనివాస్ బొమ్మ రాజమౌళి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గణితంలో రాణిస్తే జీవితంలో ఉన్నత స్థానం

జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీష్‌కుమార్

నవతెలంగాణ-గణపురం

గణితంలో ఎవరు రాణిస్తారో వారు జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని జెడ్పీహెచ్ స్ ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించి వారు మాట్లాడారు. నిత్య సాధన ద్వారానే గణితంపై విద్యార్థులు పట్టు సాధిస్తారని చెప్పారు. సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగితే లక్ష్యం సాధిస్తారని చెప్పారు. కాగా పోటీలలో మండలం నుండి గెలుపొందిన పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పరికి రమేష్, సదానందం, జ్యోష్న, ప్రవీణ్, మంజుల, రాజ్యలక్ష్మి, భరత్ కుమార్, పోతరాజు శ్రీనివాస్, దేవేందర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను తహసీల్దార్ తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిషాల మోడల్ స్కూల్‌ను తహసీల్దార్ సునీత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్‌ను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విధుల్లో అలసత్వం వహించారాదాని సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ హుస్సేన్, ఆర్ఐ సురేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘుపతి తదితరులు ఉన్నారు.

ఇసుక లారీల పట్ల చర్యలు తీసుకోవాలి

ఆర్డీఓ శ్రీనివాస్‌కు బీఎస్పీ వినతి

నవతెలంగాణ - ములుగు

ఇసుక లారీల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ కోరారు. శుక్రవారం ములుగు ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజశేఖరవర్మ మాట్లాడుతూ... ములుగు జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలు ఏటూర్ నాగరం, మంగపేట, వెంకటాపూర్, వాజేడు మండలాల నుండి ములుగు హైవే రోడ్డు మీదుగా హైదారాబాద్, ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారని అన్నారు. ఓవర్ లోడ్ ఇసుక లారీల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ఈ ఇసుక లారీల వల్ల అనేకమంది మృత్యువాత పడ్డారన్నారు. ఇసుక లారీలను నిర్దిష్ట సమయంలో మాత్రమే నడిచే విధంగా, ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తున్న లారీలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ములుగు అసెంబ్లీ అధ్యక్షుడు కోగిల అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కన్నుల పండుగగా విజయోత్సవ ర్యాలీ...

ప్రారంభించిన మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ కన్నుల పండుగగా కొనసాగింది. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క ర్యాలీని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డ్వాక్రా మహిళలు, వైద్యశాఖకు చెందిన అధికారులు, జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు పొందిన సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా, ప్రభుత్వ కళాశాల నుండి డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కళాకారులు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కళా ప్రదర్శన చేయడం పలువురిని ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధశాఖల చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి మండలం చేసినం : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మల్లంపల్లి మండలంగా ప్రకటించడం జరిగిందని, మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మల్లంపల్లి గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం మల్లంపల్లి మండలం ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చెయ్యడం జరిగిందని అన్నారు. త్వరలోనే మండల కార్యాలయాలు నిర్మించి పరిపాలన అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మండల సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో బోధకులేరీ ?

ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి

నవతెలంగాణ-వెంకటాపురం

మండల కేంద్రం లోని జూనియర్ కళాశాలలో సమస్యలతో విద్యార్థుల చదువు సాగేది కష్టం అని, బోధనా సిబ్బంది లేరని నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల విద్యార్థులతో సమాస్యలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలను ఏర్పాటు చేసిన అధికారులు బోధకుల నియామకాలు చేపట్టకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ భవనం లేదని, రెండు రూముల్లో నాలుగు గ్రూపుల విద్యార్థులు కలిసి కూర్చుంటున్నట్లు తెలిపారు. 90మంది చదువుతున్న కళాశాలలో అధ్యాపకులు లేకపోవడం దారుణమన్నారు. గెస్ట్ లెక్చరర్స్‌తోటే కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కనీసం ప్రిన్సిపల్ లేకుండా కాలేజిని నడపడం సిగ్గు చేటన్నారు. వందల కోట్ల గిరిజన సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇంకో రెండు నెలల్లో చివరి పరీక్షలు ఉండడం తో ఉత్తీర్ణత కోల్పోతామనే భయంలో విద్యార్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించి బోధనా అధ్యాపకులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, మడకం రవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత నిర్వహణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వెంటనే అమ్మ ఆదర్శ కమిటీ ఖాతాలలో జమ చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్‌కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యా లయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత సంవత్సరం కొన్ని పాఠశాలలో నియమించిన విద్యా వాలంటీర్లకు జీతాలు చెల్లించడంలో జాప్యం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన సమయంలో అల్పాహారం అందించిన ప్రధానోపాధ్యాయులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్లో నిర్వహణ కోసం నిధుల మంజూరి ప్రక్రియ ఆలస్యమవుతందన్నారు స్థానికంగా ఉండే ఎఫ్ఏఓ ను నియమించాల కోరారు. పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని అన్నారు. రిటైర్మెంట్ అయ్యే ఉపాధ్యాయులు పెన్షన్ ప్రపోజల్స్ పంప డానికి వీలుగా రిటైర్ అయ్యే ఉపాధ్యాయుల జాబితాను వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖకు సంబంధించి అధికారిక సమాచారం అందరికీ అందుబాటులో ఉండే విధంగా వెబ్సైట్ రూపొందించాలన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో నెలల వారిగా నిధులు మంజూరు చేయాలని కోరారు.

పోలిస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సుభాష్‌ముదిరాజ్

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం డిసెంబర్ 1న ఆత్మ బలిదానం చేసుకున్న తొలి అమరుడు పుట్టకొక్కుల పోలిస్ కిష్టయ్య ముదిరాజ్‌ను తెలంగాణ తొలి అమరుడిగా ప్రకటించి ఆయన జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న పోలిస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ముదిరాజ్ సం ఘాలు మండలం, జిల్లా కేంద్రాల్లో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నేరెళ్ల జోసెఫ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు జరిగే ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నేరెళ్ల జోసెఫ్ కోరారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ...గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పయిజాన్ తో అస్వస్థకు గురవుతు, ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ లపై సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి సంఘట నలు పునరావృతం అవుతున్నాయని, విద్యార్థుల ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని, సంవత్సర కాలం నుండి విద్యాశాఖ మంత్రి లేక విద్యారంగం గందరగోళంగా తయారైందని ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నియమించి హాస్టళ్లపై ప్రత్యేక దష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.



నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-గణపురం

పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. శుక్రవారం గణపురం పోలిస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, విధుల నిర్వహణ, పరిష్కారం, పోలిస్‌స్టేషన్‌లో కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సంబంధించిన చర్యల గురించి ఎస్ఐ రేఖ అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలిస్ స్టేషన్ లోని పెండింగ్ కేసులు, రికార్డులు, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్, లాకప్ రూం వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధి గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. దొంగతనాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పాత నేరస్తుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మండలంలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు అమర్చేలా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. డీఎస్పీ సంపత్, చిట్యాల సీఐ మల్లేష్, సీసీ ఫసియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



డీసీసీబీ బ్యాంక్‌ను ఎస్పీ పరిశీలన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని డీసీసీ బ్యాంకును శుక్రవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా బ్యాంక్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పనితీరు, బ్యాంకుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బ్యాంక్ అధికారులకు సూచనలు చేశారు. బ్యాంకు సమీపంలో పెట్రోల్ బంక్ ఉండగా బంక్ ను కూడా పరిశీలించారు. పెట్రోల్ బంక్ మూలంగా డిసిసి బ్యాంకుకు ఏమైనా సమస్య వస్తుందా అని పరిశీలించారు. పెట్రోల్ బంక్‌లో ఏమైనా ప్రమాదాలు జరిగితే గ్యాస్, ఇసుక లాంటివి అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సంఘటన జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేశ్ ఎస్సై అశోక్, సీసీ ఫసియుద్దిన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'పది' పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

మార్చి-2025లో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ సప్లమెంటరీ విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా డిసెంబర్ 5వ తేదీ లోగా పరీక్షల ఫీజు గడువు పొడగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రూ. 50 ఆలస్య రుసుముతో డిసెంబరు 12వతేదీ వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 19వ తేదీ వరకు, రూ.500 ఆలస్యరుసుముతో డిసెంబరు 30వ తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజుతో పాటు రూ.60 అదనంగా కట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల లోపు ఉన్నట్లయితే తహసిల్దార్ గారు ఇచ్చిన ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు సంబంధిత www.bse.telangana.gov.in వెబ్సైట్‌ను సందర్శించి 10వ తరగతి పాఠశాల కోడ్ ద్వారా లాగిన్ అయి ఆన్లైన్లో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని సూచించారు.

జిల్లాలో కుష్టు వ్యాధిని అంతం చేయాలి

డీఎంహెచ్ఓ గోపాలరావు



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో కుష్టి వ్యాధిని అంతం చేయాలని డీఎంహెచ్ఓ గోపాల రావు వైద్యశాఖ సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశపు హాల్‌లో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం ఒకరోజు శిక్షణ శిబిరం శుక్రవారం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్‌కుమార్, లెప్రసీ, టీబీ నియంత్రణ, కీటక జనిత వ్యాధుల కంట్రోల్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ భవ్యశ్రీ, మాతా సంరక్షణ, పోషణ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీకాంత్, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జిల్లా ప్రోగ్రాం అధికారి రణధీర్, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పవన్‌కుమార్‌తో కలిసి డీఎంహెచ్ఓ పాల్గొని మాట్లాడారు. కుష్టు వ్యాధిని నిర్మూలించాలని తెలిపారు. శిక్షణ పొందిన వైద్యాధికారులు, సూపర్వైజర్లు ఆశా కార్యకర్తలకు కుష్టు బాధితుల గుర్తింపుపై శిక్షణ ఇచ్చి పర్యవేక్షించాలన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం డిసెంబర్ 2వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామాల్లో రోజుకు 20 ఇండ్ల చొప్పున సర్వే చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డెమో సంపత్, డీపీ మోస్ సాంబయ్య, సంజీవరావు, సత్యనారాయణ, ఏఎంఓ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, ఎన్సీడీసీ కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్స్ భూపాల్‌రెడ్డి, సాంబయ్య, మానిటరింగ్ సూపర్వైజర్ సురేశ్‌బాబు, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శుభ్రమైన ఆహారాన్ని అందించాలి : ఎంపీడీఓ భద్రు



నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు వసతి గృహాల వంట సిబ్బందికి ఎంపీడీవో బద్రు సూచించారు. శుక్రవారం మండల కేంద్రం లోని విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి పొదెం మేనక అధ్యక్షతన ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేసే వంట సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడారు. వసతి గృహాల్లోని వంట సిబ్బంది మెనూ పాటించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్ కమలాపురం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు జి శ్రీనివాస్, జెడ్పీహెచ్ఎస్ రాజుపేట ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, కేజీబీవీ ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలను తాసిల్దార్ సందర్శన



నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల మూడు రోజుల క్రితం నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘ టన విధితమే. ఈ క్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ బాద గిరిబాబు శుక్రవారం మండలంలోని మేడారం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఇంగ్లీష్ మీడియం), ఊరట్టం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో గదులు, వంట పాత్రలు, బి య్యం నిల్వలు, నిత్యవసర సరుకులు, కూరగాయలు, ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారం అందజేయాలని సూచించా రు. విద్యార్థులకు ఏమైనా ఆహార సంబంధమైన, ఫుడ్ పాయిజన్, ఆరోగ్య సంఘ టనలు తలెత్తితే పాఠశాలల యజమాన్యాలే బాధ్యత వహించాలన్నారు. మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు గొప్ప లక్ష్యాలను పెట్టుకొని ఆ దిశగా ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు.

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు



నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్, గంగారం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఏపిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడ కుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. ఏవన్ గ్రేడ్ వరి ధాన్యానికి కింటాకు రూ. 2,320, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ శ్రీ సాయి గ్రామైఖ్య సంఘం అధ్యక్షులు సాధనపెళ్లి రామ నర్సు, సభ్యులు, గంగారం చైతన్య గ్రామైక్య సంఘం అధ్యక్షులు గౌరబోయిన సుశీల, కమిటీ సభ్యులు, ఐకెపి సీసీలు నాలి సుజాత, దోబే నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్, మాజీ సర్పంచ్ పులి పెద్ద నరసయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి దానక నర్సింగరావు, రైతులు మేడిశెట్టి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-టేకుమట్ల

ఎస్టీ గురుకులాల్లో నిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరస నగా తెలుగు సంక్షేమ భవన్ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. కాగా శుక్రవా రం స్థానిక బీజేపీ నాయకులను టేకుమట్ల మండల పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు బీజేవైఎం మండల నాయకుడు నూనెటి అరుణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు, బూత్ అధ్యక్షుడు సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
శనివారం నవంబర్ 30, 2024

అదుపుతప్పి ఆటో బోల్తా....

ఒకరు మృతిఅయిదుగురికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ-రేగొండ



మూల మలుపు వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో ఒకరు మృతిచెందగా మరో ఐదుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం వరంగల్ జిల్లా ఆటోనగర్ కు చెందిన వావిలాల నరసయ్య (58) బంధువులతో కలిసి ఆటోలో గోరి కొత్తపల్లిమండలం వెంకటేశ్వర్ల పల్లిలోని బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రేగొండ పోలీస్ స్టేషన్ దాటిన తర్వాత జగ్గయ్యపేట మూలమలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో నరసయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై ఎస్. సందీప్ కుమార్ తెలిపారు. మరో ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా 108 వాహనం లో వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.



రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు సాంఘిక సంక్షేమ గురుకులం విద్యార్థినులు

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులం విద్యార్థినులు 4 నలుగురు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు.అక్టోబర్ 26న హన్మకొండ డీఎస్ఎ బాక్సింగ్ హాల్ లో 68వ ఎస్జిఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జరిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండ్-19 బాక్సింగ్ పోటీలలో లక్ష్మి ప్రసన్న స్వర్ణ పతకం, ఈ నెల 16న జరిగిన అండర్-17 బాక్సింగ్ పోటీలలో బి.అక్షయ (44కేజీలలో) స్వర్ణ పతకం, కె. కీర్తన (68కేజీలలో) స్వర్ణ పతకం, ఎస్.హర్షిత (82 కేజీలలో) స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రమేష్ తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ 2,3 తేదీలలో హన్మకొండలోని కెడిసి ప్రక్కన ప్రభుత్వ పాఠశాల మైదానం, బాక్సింగ్ హాల్ 68వ ఎస్జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో వారు పాల్గొంటారని కోచ్ రమేష్ పేర్కొన్నారు. విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మదబాయ్, పిడి త్రివేణి, పిఈటీ శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

హలో మాల చలో హైదరాబాద్

నవతెలంగాణ-మహాదేవపూర్

డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మాలల సింహ గర్జన సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని శుక్రవారం మహాదేవపూర్ మండలంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు శేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ నాయకత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. మాలమానాడు నాయకులు మెరుగు పెద్ద మల్లయ్య, ఎంపెల్లి సారయ్య చింతల వెంకటేశ్వర్లు, మెరుగు జాన్, సేనపురి మహేష్, మెరుగు విజయ్, దుంపల నిష్కల్, మెరుగు నవీన్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

పార్టీ మండల కార్యదర్శి ఎండీ గఫూర్ పాషా

నవతెలంగాణ-ములుగు

డిసెంబర్ 6, 7, తేదీలలో ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ ములుగు మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ ములుగు మండల కమిటీ సమావేశం కలువల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ ములుగు మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై మో యలేని భారాలు వేస్తోందన్నారు. కొద్ది మంది చేతిలోనే దేశ సంపద మొత్తం పోగుపడేటట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశంలో రైతాంగ పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉందని అన్నారు. దేశ వ్యవసాయ రంగం 80 శాతం నుంచి 55శాతం పడిపోయిందని అన్నారు. రానున్న రోజులో వ్యవసాయ రంగం కార్పొరేట్ కంపెనీల చేతిలోకి పోయే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఢిల్లీ



రైతాంగపోరాట కాలంలో రైతులు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలుపరిచి సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడాలని అన్నారు. పంటలకు సరైన గిట్టుబాటు ధరల చట్టం చేయాలని వ్యవసాయ రంగానికి అన్ని రకాల సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి ప్రజా వ్యతిరేకతకు లోనై ఎన్నికలలో ఘోర పరాజయం పాలయిందని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో పూర్తిగా విఫలం అవుతుందని అన్నారు. రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో మాఫీ చేయలేదని అన్నారు. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదని భూ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. ఇలా అనేక హామీలు అమలు కాక నిరుత్సాహంలో ప్రజలు ఉన్నారని అన్నారు. సమస్యలన్నింటిని ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో జరగనున్న పార్టీ ములుగు జిల్లా మహాసభలలో చర్చించి ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసుకోవడం జరుగుతుందని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు హాజరవుతారని అన్నారు. జిల్లా నలు మూలల నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. డిసెంబర్ 6 తేదీన బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్, కోర్ర రాజు, రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, జన్ను దేవేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సండ్రుపల్లిలో గత రెండు రోజుల క్రితం జరిగిన హార్వెస్టర్ యజమాని హత్య కేసును పోలీసులు ఛేదించారు. మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కొమ్మెర గ్రామానికి చెందిన హార్వెస్టర్ యజమాని ముత్యాల శ్రీకాంత్ గౌడ్ వ్యవసాయ పని నిమిత్తం మహాదేవపూర్ మండలం చెంద్రుపల్లి గ్రామానికి వచ్చాడు. బుధవారం సాయంత్రం ముగ్గురు దుండగులు కత్తులతో పొడిచి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని మహా దేవపూర్ కాళేశ్వరం పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేశారు. ముగ్గురు అనుమానితులను గుర్తించి విచారించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం శివ కృష్ణ అనే వ్యక్తి తన గ్రామంలో వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అతని భార్య వడ్డీలకు డబ్బులు ఇస్తుంది. ఈ క్రమంలో ఆమె తన సోదరుని స్నేహితుడైన శ్రీకాంత్ కు లక్ష రూపాయలు డబ్బులు వడ్డీగా ఇచ్చింది. ఇట్టి డబ్బులు నిమిత్తం తరచుగా శ్రీకాంత్ కి ఫోన్ చేసి మాట్లాడుతూ ఉండటంతో శివకృష్ణకు అనుమానం వచ్చి తన భార్యను ,శ్రీకాంత్ ను పలుసార్లు హెచ్చరించాడు. వడ్డీ డబ్బుల విషయంలో శివకృష్ణ భార్య శ్రీకాంత్‌కు మరల ఫోన్ చేశాడు.



దీంతో శివకృష్ణ ఎలాగైనా శ్రీకాంత్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడు. తన చిన్ననాటి స్నేహితుడైన ఎండి ఫయాజ్ కు తెలిపి, కొమర గ్రామానికి చెందిన సాయికిరణ్‌తో స్నేహం ఏర్పరచుకొని శ్రీకాంత్ కదలికలు తెలుసుకున్నారు. బుధవారం ఉదయం శ్రీకాంత్ కోసం కొమ్మెర గ్రామానికి రాగా సాయి కిరణ్ షాప్ వద్ద శ్రీకాంత్ లేడని తెలుసుకొని అక్కడే మద్యం సేవించి చంద్రుపల్లి గ్రామానికి చేరుకున్నారు. శివకృష్ణ, ఫయాజ్‌లు వారు తెచ్చుకున్న కత్తులతో శ్రీకాంత్‌ను పొడిచి చంపి పారిపోయారు. శ్రీకాంత్ ఫోన్ కాల్ డేటా ఆధారంగా ముగ్గురు అనుమానితులను విచారించగా విషయం బయటపడింది. దీంతో ఆ ముగ్గురిని అరెస్ట్ చేసి నిందితుల నుండి కత్తిని, రక్తపు మరకలు ఉన్న బట్టలను, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, పలిమేల ఎస్సై తమాషా రెడ్డి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-టేకుమట్ల

ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం పట్టుకున్నట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు. తన సిబ్బందితో కలిసి గరిమిళ్ళపల్లిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు గర్మిళ్లపల్లి చౌరస్తాలో ద్విచక్ర వాహనంతో వస్తున్న వ్యక్తిని తనఖీ చేశారు. అతని దగ్గర గుడుంబా కవర్ ప్యాకెట్స్ లభ్యంకాగా స్వాధీనం చేసుకున్నారు. చిట్యాల మండలం అందుకుతండా గ్రామానికి చెందిన అజ్మీర సమ్మయ్యగా గుర్తించి అరెస్ట్ చేసి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

బీజేపీ, బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ మహాదేవపూర్

రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల సంక్షేమ హాస్టలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్‌తో వరుసగా అస్వస్థతకు గురవుతున్న అంశంపై బీజేపీ మోర్చాల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదు మొసబ్ ట్యాంక్ ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ క్రమంలో శుక్రవారం మహాదేవపూర్ మండలంలో బీజేపీ, బీజేవైఎం నాయకులను అక్రమ అరెస్టులు చేశారు. ఇది కాంగ్రెస్ చేతకానితనానికి నిదర్శనమని మహాదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న వరుస ఘటనల వెనుక రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని మంత్రి సీతక్క పేర్కొనడం సరికాదన్నారు. ఇన్ని నెలలు కావస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్పటికైనా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తగు అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అరెస్టైన వారిలో మహాదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మండల మాజీ అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, యువ మోర్చ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్ రావు, బీజేపీ నాయకులు కన్నెబోయిన ఐలయ్య తదితరులు ఉన్నారు,

నెరవేరిన నైన్‌పాక, వరికోల్‌పల్లి, చైన్‌పాక రైతుల కోరిక

కేసీఆర్, రమణారెడ్డి చిత్ర పటాన్నికి పాలాభిషేకం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం నైన్ పాక చైన్పాక, వరికోల్ పల్లి రైతుల కరెంట్ కష్టాలు చూసి, వారి కష్టాలను తీరుస్తూ నైన్పాక గ్రా మంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ సహ కారాలతో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేశారు. అందుకు కా వాలసిన నిధులను మంజూరు చేసి సబ్ స్టేషన్ నిర్మించారు. పనులు పూర్తి చేసుకోవడంతో మూడు గ్రామాల రైతులు సంతోషంతో



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు తీసుకొ చ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెకోల్ల రాజు, నాగుల సాంబయ్య, మెండు రవీందర్, ఈర్ల మల్ల క్క, కస్పాద సమ్మయ్య, శ్రీపతి, తిరుపతి ఉయ్యాల రఘు, పెండెల సంజీవ్, పోతుగంటి బిక్షపతి, చిన్నవేని రవి, చిన్నాల వెంకన్న మండ గోపి, పంచిక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

దీక్షాదివస్ లో పాల్గొన్న మండల నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గండ్ర దంపతులు చేపట్టిన దీక్ష దివాస్ కార్యక్రమానికి శుక్రవారం బిఆర్ఎస్ మండల నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాల వేయగా, అక్కడ నుండి అమరవీరుల స్తూపం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పించి, పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, యూత్ మండల అధ్యక్షులు మారపల్లి మోహన్, మాజీ మండల అధ్యక్షులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు రాజేందర్, కరన్ బాబు, రమేష్, భాస్కర్, చంద్రమౌళి, శ్రవణ్ కుమార్, భద్రయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ వాసికి అరుదైన గౌరవం

నవతెలంగాణ-కమలాపూర్



మండల కేంద్రానికి చెందిన ప్రగతి యువజన సంక్షేమ సంఘం సభ్యుడు పెరుమాండ్ల రాజేష్ కుమార్ ను రాష్ట్ర స్కేటింగ్ బందానికి మేనేజర్ గా హైదారాబాద్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నియమించింది. డిసెంబర్ 5 నుండి 15 వరకు మైసూర్ లో ఆర్ఎస్ఎఫ్ఐ నిర్వహించే 62వ జాతీయ స్కేటింగ్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర బృందానికి పెరుమాండ్ల రాజేష్ కుమార్ అధ్యక్షత వహిస్తున్నాడని రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ వెలువడించింది. రాజేష్ కుమార్ నియామకం పట్ల ప్రగతి యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పబ్బు సతీష్, అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి, ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పబ్బు అశోక్, ప్రగతి యువజన సంక్షేమ సంఘం గౌరవ, మాజీ అధ్యక్షులు బాలసాని దేవేందర్ గౌడ్, మంద రాజేష్ కుమార్, ఈటల రమేష్, జక్కు కష్ణమూర్తి, పచ్చిమట్ల కుమారస్వామి, కునూరి శ్రీనివాస్, తాళ్ళ నవీన్, పబ్బు లక్ష్మణ్, మెడిపెల్లి రాజు, ఓదెలు, రాజు, కుమార్, ముఖేష్, ఓంకేశ్, యూత్ సభ్యులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరామ్మ రాజ్యంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీట



- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబన కోసం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మహిళ శక్తి క్యాంటీన్ ను ఖాజీపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జి డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే తో కలిసి ప్రారంభించారు. క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం అక్క, చెల్లెళ్ళతో సరదాగా ముచ్చటించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక మహిళల ఆర్థిక అభివద్ధి కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు రూ.500లకే వంట గ్యాస్, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో దిగ్విజయంగా కొనసాగుతోంది అన్నారు. మహిళల మౌళిక వసతుల కల్పనలో ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం భీమారంకు చెందిన ఆకుల రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆకుల రాంబాబు కుటుంబాన్ని శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి,నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, ఆకులకుమార్, ఎర్రగట్టుగుట్టదేవస్థానం డైరెక్టర్స్ చల్లా సుమంత్ యాదవ్, సాయి చరణ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్ గత పాలకుల వల్లే అభివృద్ధి చెందలేదు



నవతెలంగాణ-సుబేదారి

31వ డివిజన్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి చెందలేదని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. 31వ డివిజన్ హంటర్ రోడ్ లోని వాసవికాలనీ, గాయత్రికాలనీలో పశ్చిమ ఎమ్మెల్యే పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్లే అభివద్ధి చెంద లేకపోయినా కాలనీలన్ని అభివృద్ధి చెందేలా చూస్తామని అన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు డివిజన్ల అభివద్ధి లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు చేపడుతుందని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు సూచనలతో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మాతోపాటు కాలనీ వాసులందరూ ముం దుకు రావాలన్నారు. ప్రజలు సహకరిస్తే అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎమ్మెల్యేను, కార్పొరేటర్‌ను సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యాసంగి మొదలైన రైతు భరోసా అందేది ఎన్నడు ?

- రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు

నవతెలంగాణ-నడికూడ



తెలంగాణ రాష్ట్రంలో యాసంగి మొదలయ్యింది. రైతులకు పెట్టుబడి తిప్పలేనా రైతుకు రైతు భరోసా అందేదెన్నడని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడం, వానకాలం పంటకు రైతు పెట్టుడికి రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వకపోవడం రైతులు అధిక వడ్డీతో ప్రవేట్ అప్పులు చేసి రైతులు పంటలు సాగు చేసి వానకాలం వడ్లు ప్రభుత్వం సరైన టైంలో కొనలేక దళారులకు తక్కువధరకు అమ్ముకొని ఇప్పటికే రాష్ట్రంలో రైతులు నష్టాల్లో కూరు కు పోయారు. ప్రభుత్వం వెంటనే రైతుల పక్షాన ఆలోచించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతుల రుణమాఫీ పూర్తి గా అమలు చేయాలని వానకాలం పంట, యాసంగి పంట రైతు భరోసా వెంటనే డిసెంబర్ మొదటి వారంలో రైతుఖాతాలో వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాం గ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పడం కాదు రైతులకు మేలు చేసి రైతుల పక్షాన నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా తరఫున రైతుల పక్షాన ప్రభుత్వాన్ని వరికెల కిషన్‌రావు డిమాండ్ చేశారు.

బాక్సింగ్ విజేతలకు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ-హసన్‌పర్తి



బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచి స్టేట్ లెవెల్ బాక్సింగ్ లో గోల్డ్, బ్రోంజ్ మెడల్ సాధించిన విద్యార్థులను శుక్రవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అభినందించారు. ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు ఈనెల 23, 24 తేదీల్లో హైదరాబాదు లోని లాలగుడలో నిర్వహించిన పోటీలో వీరు మెడల్స్ సాధించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో హసన్ పర్తి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న చెంగ్లల లక్ష్మణ్ గోల్డ్ మెడల్ సాధించటమే కాకుండా,డిసెంబర్ లో ఢిల్లీ జరిగే జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు అండర్ యు -17 విభాగంలో ఎంపికైన గోల్డ్ మెడల్ లక్ష్మణ చారి, బ్రాండ్ మెడల్ సాధించిన జన్ను నిషాంత్ ఇద్దరు విద్యార్థులకు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఈ స్థాయి రావటం కోసం కృషి చేసిన కోచ్ పార్థసారథి, ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు సుభాస్ రెడ్డి, నర్సింహులు, వెంకటస్వామి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కేంద్ర అధికారుల బృందం సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల వ్యాప్తంగా కేంద్ర సచివాలయం బందం సుడిగాలి పర్యటన నిర్వహించింది. శుక్రవారం మండలంలోని ఆత్మకూర్, తిరుమలగిరి గ్రామ పంచాయతీలను కేంద్ర సచివాలయం అధికారుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ మండల కార్యాలయం లో ఆయా శాఖల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ద్వారా చేపట్టబడుతున్న వివిధ సంక్షేమ పథకాలను అమలు తీరును కేంద్రబృందం పరిశీలించారు. మొదటగా మండలంలోని పీహెచ్‌సీని సందర్శించి మెడికల్ ఆఫీసర్, సిబ్బందితో సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌హెచ్ ఎం ద్వారా చేపబడుతున్న కార్యక్రమాలను అధికారుల బృందానికి వైద్య అధికారులు వివరించారు. అనంతరం తిరుమలగిరిలోని కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి రోజు వారిగా అందిస్తున్న ఆహారంపై విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ రెసిడెన్షియల్ లో ఎంజీఎంఆర్ఈజీఎస్ ద్వారా నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం ను పరిశీలించారు. అలాగే మండల కేంద్రంలోని స్వయం సహాయక బృందాల ద్వారా నిర్వహిస్తున్న ఫుట్‌వేర్ షాప్, కిరాణం షాపులను సందర్శించి వాటి ద్వారా వారి స్థితిగతులను వివరాలను తెలుసుకొన్నారు. తదుపరి ఆత్మకూరు గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీ నందు అమలు జరుగుతున్న సిటిజన్ చార్ట్ ను పరిశీలించి ఆత్మకూర్ గ్రామపంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గతంలో పొందిన అవార్డులను పరిశీలించారు. తదుపరి గుడెప్పహడ్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రం ను సందర్శించి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి వివరాలు సేకరించారు. వివిధ శాఖల ద్వారా అమలు చేయుచున్న సంక్షేమ పథకాల తీరులను చూసి సంతప్తి వ్యక్తం చేసినారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర అధికారుల బందానికి నాయకత్వం వ్యవహరించారు. కేంద్ర బందంలో బసంత్ రంజిత్ సింగ్, రమేష్ దేశ్వాల్, సింహఅగర్వాల్, అనామిక గుప్తా, పంకజ్ కుమార్, సుధీర్ యాదవ్, వర్షిని ఎనిమిది మందితో బందాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విమల, ఏపీఓ రాజిరెడ్డి, మెడికల్ ఆఫీసర్ స్పందన, మండల పశు వైద్యాధికారి ధర్మానాయక్ సిడిపిఓ ఐసిడిఎస్, సూపర్వైజర్లు, ఇజియస్, ఐకెపి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తోపాటు డిఆర్డిఓ సంపత్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ముఖ్యమంత్రి

నవతెలంగాణ-నయీంనగర్



విద్యార్థుల ప్రాణాలు పోతున్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ నగరంలోని రాంనగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్,ఉట్కూరిప్రణీత్,కావ్యలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెలరోజుల నుండి ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతుందన్నారు.విద్యార్థులకునాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతలేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్‌పాయిజాన్‌తో అస్వస్థతకు గురవుతున్నారు. వరుస ఘటనలపై సీఎం బాధ్యత వహించాలని, ఫుడ్‌పాయిజన్‌తో మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

ఈనెల 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని వారు విద్యార్థులకు పాఠశాలల యజమాన్యాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు వినయ్ ,అరుణ్, బాలకృష్ణ, వంశీ,పవన్, శ్రీపతి , వినయ్, పవన్‌కళ్యాణ్, జస్వంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో అధ్వాన్నంగా మధ్యాహ్న భోజనం



నీళ్ల కూరలు, బ్లీచింగ్ వాసనతో అన్నం

ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్న విద్యార్థులు

ఫుడ్ సేఫ్టీ కమిటీతో పర్యవేక్షణ చేపడతాం

మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి

నవతెలంగాణ-శాయంపేట

పక్క ఫోటోలోని దశ్యాన్ని గమనిస్తే విద్యార్థులు పిక్నిక్ కు వెళ్లి టిఫిన్ బాక్స్ లలో భోజనం చేస్తున్నారు అని అనుకుంటే పొరబడినట్లే. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తినలేమని ఇంటి నుండి టిఫిన్ బాక్స్ లలో భోజనం తెచ్చుకొని తింటున్న సంఘటన మండలంలోని పెద్దకొడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనువిందు చేస్తోంది. వివరాల్లోకి వెళితే... మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 98 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడంతో విరక్తి చెందిన కొంతమంది విద్యార్థులు తమ ఇంటి నుండి టిఫిన్ బాక్స్ లో భోజనం తెచ్చుకొని తింటున్న దశ్యాలను శుక్రవారం నవ తెలంగాణ క్లిక్ మనిపించింది. ఇదే విషయమై విద్యార్థులను అడగగా అన్నంలో తెల్ల పురుగులు వస్తున్నాయని, ఉడికి ఉడకని అన్నం వడ్డిస్తున్నారని, భోజనం చేస్తున్నప్పుడు బ్లీచింగ్ వాసన వస్తుందని, నీళ్ల కూరలు పెడుతున్నారని విద్యార్థులు తెలిపారు. గురువారం 6 వ తరగతికి చెందిన మడికొండ అనిల్ కుమార్, కోగిల అఖిల్ మధ్యాహ్న భోజనం తిని వాంతి చేసుకున్నారని విద్యార్థులు తెలిపారు. ఇటీవల టమాట మీల్ మేకర్ కూర వండగా దుర్వాసన రావడంతో ఉపాధ్యాయులు మరలా కూరను వండించినట్లు గుర్తు చేశారు. పాఠశాలలోని వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని తెలిపారు. హెచ్ఎం సారయ్య కూడా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడంతో, విషయాన్ని ఎంఈఓ, డిఈఓ కు ఓరల్ గా సమాచారం అందించినట్లు తెలిపారు. గత నెల క్రితం ట్యాంకును క్లోరినేషన్ చేయడం, అదేనీటితో అన్నం వండడంతో బ్లీచింగ్ వాసన వచ్చిందని, అప్పటి నుండి మినరల్ వాటర్‌తోనే వంటలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే విషయమై పాఠశాలను తనిఖీ చేయడానికి వచ్చిన ఎంఈఓ బిక్షపతిని వివరణ కోరగా ఫుడ్ సేఫ్టీ కమిటీలో హెచ్ఎం చైర్మన్ గా, మరో ఇద్దరు ఉపాధ్యాయులు సభ్యులుగా ఉండి ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షణ చేస్తూ, వంటలు రుచి చూసాకే విద్యార్థులకు వడ్డించాలన్నారు. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుండి వివరాలు సేకరించారు. 98 మందిలో 15 మంది మాత్రమే టిఫిన్ బాక్స్‌లో తెచ్చుకున్నారని మిగిలినవారు మధ్యాహ్నం భోజనాన్ని తింటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వాహకురాలికి నోటీస్ ఇవ్వాలని ఇన్చార్జి హెచ్ఎం భాస్కరరావును ఆదేశించారు. నాణ్యమైన భోజనం అందించకుంటే మరొకసారి నోటీసు జారీ చేసి తొలగించాలని, నామ్స్ ప్రకారం కొత్తవారిని టెస్టింగ్ చేసి, బాగావండిన వారికి నిర్వహణ బాధ్యత అప్పగించాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు.

తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి... తెలంగాణ గాంధీ కేసీఆర్

ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

దీక్షా దివస్‌లో మాజీ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. దీక్ష దివాస్ కార్యక్రమం శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు టిఆర్ఎస్ శ్రేణులు స్థానిక నెహ్రూ పార్క్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖం చాటేసిన రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమా అని నేడు ముఖ్యమంత్రిగా అయ్యారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలకోరు అని అన్నారు. పరిస్థితులకు అవసరాలకు అనుకూలంగా పూటకో మాట రోజుకు విధంగా మాట్లాడతారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రయత్నంలో టిడిపిలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఎప్పటికీ తప్పించుకునేవాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలైన ఇందిరా గాంధీ, వైయస్ రాజశేఖర్ రెడ్డి ని, పీవీ నరసింహారావు లను తిట్టాడు అన్నారు అలాగే సోనియా గాంధీ 1000 మందిని చంపిన బలి దేవత అంటున్నాడు, ఇప్పుడు ఏమో దేవత, తెలంగాణ తల్లి అని రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అబద్ధాలు మాటలు చెప్పి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి బ్రోకర్ మాటలు నమ్మి మోసపోయారు అన్నారు. ఈ రోజు ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా రియాలీజ్ అయ్యారు అని తెలిపారు. ఒక నెలలో ఎన్నికల్లో వచ్చిన తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేశారని విజయోత్సవాలు నిర్వహించుకుంటున్నారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా ఏర్పడిందన్నారు. తెలంగాణ సాధించిన నేత కెసిఆర్ తెలంగాణ గాంధీ అని వర్ణించారు. పదేండ్ల కాలంలోనే ప్రజలు రాష్ట్రంలో సుభిక్షంగా ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉచిత కరంటు, రైతుబంధు, 2000 రూపాయల పెన్షన్లు, రైతుల కోసం వారి నీటిపారుదల ప్రాజెక్టులు అనేక అభివద్ధి సంక్షేమ పనులు జరిగాయి అన్నారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందన్నారు.ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన సత్తా చాటాలని వీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో దుమ్మురేపాలన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు జరిగిన క్షణాల్లో వచ్చి వాలుతామన్నారు.

జనగామ ప్రాంతం నీవురుగప్పి నిప్పు లాంటిది :

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ ప్రాంతం ఉద్యమాలకు పురిటి గడ్డ నీవురూ గప్పి నిప్పు లాంటిది అని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. దీక్ష దివాస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా 4 వేల మంది అమరులు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలర్పించారన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లా కు ఇలాంటి చరిత్ర లేదు అన్నారు. జనగామ ప్రాంతంలో మొదట నక్సలైట్ల ఉద్యమం తధానంతరం రజాకార్లకు వ్యతిరేక పోరాటం అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాలు సాగాయన్నారు. పోరాటం త్యాగం గురించి జిల్లాలో ప్రతి ఒక్క పిల్లవాడికి తెలుసు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా, పంటల బీమా, రుణమాఫీ ఇవ్వలే,చెరువులు నింపలే అన్నారు. జిల్లా ప్రజలు కడియం శ్రీహరిని గెలిపిస్తే ద్రోహం చేసి అధికార పార్టీలో చేరారు అని అన్నారు. జనగామ ప్రజలు ఎప్పటికీ గులాబీకి అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడారు అలాగే జనగామ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బిక్షమయ్యగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, టిఆర్ఎస్ నాయకులు ఎడవెల్లి కష్టారెడ్డి, గద్దల నరసింహారావు, పెద్దిరాజు రెడ్డి, బి.సిద్దిలింగం, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్‌క్క చేవెళ్లి సంపత్, చిట్ల జయశ్రీ, బండ పద్మ, ప్రేమలతా రెడ్డి, విజయ్, జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన టిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రసాధన కోసం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ ను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కషిని కొనియాడారు. ఆంధ్ర పాలకులు చేస్తున్న దోపిడిని పసిగట్టి మన నీళ్లు, నిధులు, నియామకాలు ఆంధ్ర ప్రజలు ఏ విధంగా దోచుకు తింటున్నారో అని గుర్తించి 2001లో టిఆర్ఎస్ పార్టీని స్థాపించి 14ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి డిసెంబర్ 9న సోనియా గాంధీ తో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేయించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. 2014 జూన్ 2న ప్రత్యేకరాష్ట్రంగా అవతరించి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గారడీ ప్రజాపాలనను ప్రజలే తిప్పికొడతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడిశెట్టి గణేష్, నాయకులు బలిజే నరసింహారాములు, ఎండి రాజమహమ్మద్, కోల మచ్చయ్య, సదానందం, అశోక్, రమేష్, శివ, మహేందర్, రమేష్,కర్ణాకర్,కృష్ణారెడ్డి,వెంకట్,సాంబమూర్తి, రమేష్, రియాజ్ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

నవతెలంగాణ-ఆత్మకూరు



రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు తీవ్రఅన్యాయం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమం లో ఆత్మకూరు యూత్ అధ్యక్షుడు కుక్క ల రమేష్, గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి తాళ్ల క్రాంతి, నాయకులు పొదిల రాజు, వడ్డేపల్లి వేణు, శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

ప్రజా పోరాటాలే పాలక వర్గాలను కదిలిస్తాయి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా పోరాటాలే పాలకవర్గాలను ప్రజల వద్దకు వెళ్లే విధంగా కదిలిస్తాయని యం సిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల శుభం గార్డెన్ లో యం సిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సమావేశాలను నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ఇటీవల మరణించిన రైతు ఉద్యమ శ్రేయోభిలాషి ప్రజాతంత్రవాది, ప్రొఫెసర్ మరిగంటి యాదగిరి చార్యులు, పాలస్తీనా ప ఇజ్రాయిల్ సాగిస్తున్న ధమనకాండలో మరణించిన మృతులకు, ఉక్రెయిన్ రష్యా దాడుల్లో మతి చెందిన మతులకు, ప్రకతి విపత్తులతో మతి చెందిన మతులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ప్రజలు పోరాటాల ద్వారా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే పాలక వర్గాల మెడలు వంచి తమ హక్కులను సాధిస్తారని తెలిపారు. లగచర్ల ఘటనే ఉదాహరణ అని, పేదలు, రైతుల ఉద్యమాలతో ప్రభుత్వం వెనకడుగు వేసిందని తెలిపారు.

కేంద్రంలో బీజేపీ తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రైతులు వ్యతిరేకించడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చట్టాలను ఉపసంహరించుకుందని అన్నారు. కమ్యూనిస్టుల ఐక్య పోరాటాలే ప్రజా సమస్యల పరిష్కారానికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర కమిటీ సమావేశంలో భవిష్యత్తు ఉద్యమాల కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వనం సుధాకర్, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసా రెడ్డి, మంద రవి, యస్ కే నజీర్, వంగాల రాగసుధ, మాలోతు జబ్బార్ నాయక్, కంచ వెంకన్న, గుండె బోయిన చంద్రయ్య, తాండ్ర కళావతి, మాస్ సావిత్రి, మంద రవి, గుగులోతు అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు కదిలిన నాయకులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

దీక్ష దివసం పురస్కరించుకొని మండలంలోని నాయకులు ముందుగా చౌరస్తాలో ఉన్న తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జనగామకు తరలివెళ్లారు. తరలిన వారిలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు ఇరి రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు కానుగంటి చందు, గంధ మల్ల నరేందర్, దుడల కనకయ్య, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రైతుపండుగను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతు సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో నిర్వహించ తలపెట్టిన రైతుపండుగ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడే ప్రసంగం మధ్యాహ్నం 2గంటలకు రైతు వేదిక బచ్చన్నపేటలో దృశ్య శ్రవణమాధ్యమం నందు ప్రత్యక్ష ప్రసారం నిర్వహిం చబడుతుందని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి కోరారు.

జమా మసీదు పునఃప్రారంభం

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రంలో దాతల సహకారంతో మసీదును ఎంతో శోభాయమానంగా పునర్నిర్మాణం గావించిన జమా మసీదును కమిటీ అధ్యక్షుడు ఎండీ.షఫీయొద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంకు చెందిన ముఫ్తీలు ఆసిఫ్అలీ, సయ్యద్ఖాస్మీలు ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మహ్మద్ ప్రవక్త ఆచరించిన నియామాలు, ప్రస్తుతం ముస్లిం నడవడికలను, ఆచరించాల్సిన పద్ధతులను వివరించారు. ఈసందర్భంగా మసీదు పున:నిర్మాణానికి సహకారం అందించిన మహ్మద్ అబ్దుల్ వహీద్, మహ్మద్ అబ్దుల్ వదూద్ లతో పాటు మసీదు పున:నిర్మాణ పనులు చేపట్టిన షేక్ మౌలానా, సయ్యద్ సద్దాంలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఎస్.జీనత్ కుమార్, కుల మతాలకు అతీతంగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు గుండా వెంకటరెడ్డి, గంగావత్ లక్ష్మణ్ నాయక్, కందునూరి శ్రీనివాస్, బి.హతీరాం, మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బుడాన్, ముస్లిం మత పెద్దలు ఎండీ.రహీం ఖాన్, మహ్మద్ జిలాని, షేక్.యాకుబ్ జానీ, మహ్మద్ ఖదీర్ బాబా, మహ్మద్ మోయిన్, మహ్మద్ షబ్బీర్ ఖాన్, మన్సూర్ అలీ, బాబ్లీ, హైమద్, సలాం, నయీమ్, యాకూబ్ పాషా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో వైద్య శిబిరం.. మందులు పంపిణీ..

నవతెలంగాణ-పెద్దవంగర:

పరిసరాల పరిశుభ్రత తో పాటుగా, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తొర్రూరు వైద్యాధికారులు జ్వలిత, ఫాతిమాలు అన్నారు. శుక్రవారం చిన్నవంగర కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. అనంతరం కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆహారం తినే ముందు, తిన్న తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులు దరిచేరవని తెలిపారు. దోమల నియంత్రణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఏదునూరి శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య సిరినాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎ.రవీందర్రెడ్డి, స్టడీ మెటీరియల్ దాత ప్రత్యేక ఆహ్వానితులు సుసత ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రభుత్వ మెడికల్ కళాశాల మహబూబాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సర్జన్ డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదాంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి దాత డాక్టర్ మాలోత్ రవీందర్, చౌకిదర్లు మాట్లాడుతూవిద్యార్థులకు విజ్ఞానంతో పాటు, ఉన్నత విలువలతో కూడిన విద్యాభ్యాసాన్ని అభ్యసించి సమాజంలో ఉన్నతంగా ఎదగాలని, తద్వారా మంచి పౌరులుగా ఎదిగి సమాజాభివృద్ధికి తనవంతుగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కేదాసు వాసుదేవ్ స్టాఫ్ సెక్రటరీ బి.సరిరాం, ప్రతిభ లత, రామ్మోహర్రావు, అశోక్రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షలు ఒక సంబరం

ప్రొఫెసర్ రామచంద్రయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

చెకుముకి పరీక్షలు విద్యార్థులకు ఒక సంబరమని వరంగల్ నిట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్సీ కన్వెన్షన్ మహబూబాబాద్లో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు సమావేశం జిల్లా అధ్యక్షులు సాహితీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. రాత పరీక్ష, క్విజ్ పోటీల అనంతరం విజేతలను ప్రకటిస్తూ బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నుండి పరిశీలకులుగా వచ్చిన విశ్రాంత నిట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, మాట్లాడుతూ చెకిముకి పరీక్షలు ఒక సంబురంగా జనవిజ్ఞాన వేదిక ప్రతియేటా నిర్వహిస్తుందని, ఈ రోజు ప్రశ్నలకు ఈ రోజు విజేతలని, వేరే ప్రశ్నలకు వేరే వారు విజేతలుగా నిలిచే అవకాశం ఉందని, కనుక, అందరం విజేతలనని, అందుకే, పోటీలాగాక ఒక సంబురంగా నిర్వహించామని తెలిపారు. ప్రతి విద్యార్థి రాబోయే తరానికి వారసులని, వారి నేటి శాస్త్రీయ దక్పథమే రేపటి భవిష్యత్తు అవుతుందన్నారు. అ తదనంతరం పారిజాత జ్యువెలర్స్ అధినేత, జ్ఞాపికల దాత మాలె శ్రావణ్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యుల చేతుల మీదుగా విద్యార్థులందరికి సర్టిఫికెట్స్, జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు లింగంపల్లి దయానంద్, తడకమల్ల బ్రహ్మం, ఎర్రంరెడ్డి ఉమాదేవి, సీనియర్ నాయకులు పి.మంగపతిరావు, మైస నాగయ్య , జిల్లా, మండల బాధ్యులు, గైడ్ టీచర్లు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సెకండరీ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ-కురవి



జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం కురవి మండల అధ్యక్షులు వెంపటి సీతారాములు అధ్యక్షతన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కురవిలో మండల స్థాయి గణిత ప్రతిభ పోటీలను శుక్రవారం నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ పేపర్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ వహీద్ ఆవిష్కరించారు. ఈ పోటీలను జిల్లా టీఎంఎఫ్ అధ్యక్షులు టి.మాధవాచారి ప్రారంభించారు. మండల విద్యాధికారి వాంకుడోత్ బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. మోదులగుడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి వేద వ్యాస్కు మొదటి స్థానం, కురవి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని కె.పూజితకు రెండవ స్థానం, మొదలగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని బి.కళ్యాణికి మూడవ స్థానంలో నిలిచారు. రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో మొదటి స్థానం కె.మాధవ్, టీఎస్ ఎంఎస్ నేరడ రెండవ స్థానం, బి.అక్షయ, ఈఎంఆర్ఎస్ కురవి, మూడవ స్థానం బి.శరత్, టీఎస్ ఎంఎస్ నేరడ విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు.

గణితం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

మ్యాథమెటిక్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం మ్యాథమెటిక్స్ టీచర్స్ ఫోరం మండల అధ్యక్షుడు సమ్మిరెడ్డి, కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఈపోటీలలో మండలంలోని చిన్న ముప్పారం, కోమటిపల్లి, మేచరాజుపల్లి, ఇనుగుర్తి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఇన్ఛార్జ్ అమ్మ యాకయ్య మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడానికి, గణితం పట్ల ఆసక్తిని పెంపొదించేందుకు ఈటాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని తెలిపారు. టెస్టులలో మండల స్థాయి ప్రథమ బహుమతి ఇనుగుర్తి పాఠశాల విద్యార్థి విజయ్, ద్వితీయ బహుమతి కోమటిపల్లి విద్యార్థి ప్రియకుమార్, తృతీయ బహుమతి ముసిరాజు పల్లి విద్యార్థిని ప్రశాంతి, అనూషలను జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చాంద్, హరిసింగ్, సమ్మిరెడ్డి, నరేందర్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

సాయిలు కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ పరామర్శ

క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన పందుల సాయిలు గత 30 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న తను ఇటీవల అనారోగ్యంతో మరణించగా సాయిలు భార్య ఉప్పలమ్మ, కుమార్తెలు కనక లక్ష్మి శాంతమ్మ, ఎల్లమ్మ, దేవమ్మలను గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి సాయిలు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి 1క్వింటా, బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు బత్తుల నరేష్, సమ్మిగౌడ్ వెంట ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్గౌడ్, బబ్బురు ఉప్పలయ్య, మోడం రాజు, ఎస్కే.జానీ, వెలుగొండ కరుణాకర్ బిర్రు సుదర్శన్, గుండాల కృష్ణస్వామి, మచ్చ భద్రయ్య ఎండీ.సైదులు, గంధం వెంకన్న, గంధసిరి యాదగిరి, వేల్పుగొండ అశోక్, వేముల నవీన్, లాజరు, గుర్రాల భద్రయ్య, గంధం సంతోష్, శ్రీనివాస్, కాటయ్య, సురేష్, యాకయ్య, కంచ కటయ్య, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు జీవన భృతి ఇవ్వాలి

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా.. వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు రూ.12 వేల వేతన జీవన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సంఘం పిలుపులో భాగంగా 25నుండి 30 వరకు డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమం, డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడ్డ కూలీలు సరైన పని దొరకక పట్టణాలకు వలస పోలేక అర్థాకలితో జీవిస్తున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, భరించలేని విద్యా, వైద్యం ఖర్చులు వ్యవసాయ కూలీల జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి జీవన భృతి కింద సంవత్సరానికి రూ.12,600 చెల్లిస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి వారిని కార్మికులుగా గుర్తించి భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని వారికి సమగ్ర వేతన కూలీల చట్టాన్ని మోడీ సర్కార్ తీసుకురావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. వినతి పత్రంపై స్పందించిన ఆర్డిఓ ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, సంఘం ప్రధాన కార్యదర్శిసెగ్గం యాకయ్య, ఊడుగుల రాములు, పల్లెల పాపారావు బూర్గుల మోష,ేకశవులు, రవీందర్, బంగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఎన్పీఆర్డీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రడం గౌరమ్మ

నవతెలంగాణ-కురవి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో టైపిస్ట్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రడం గౌరమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా కూడా ఇప్పటివరకు ఏహామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీ నెలకు రూ.6000 పెన్షన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని, కలెక్టరేట్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ముత్తినేని సీతయ్య, బుక్క వీరన్న దోసపాటి వీరన్న, జటంగి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలి

నవతెలంగాణ-తొర్రూరు

ఎరువుల వ్యాపారులు రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం తొర్రూరు రైతు వేదికలో విత్తన, ఎరువుల షాపుల యజమానులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలం చెల్లిన విత్తనాలు అమ్మకూడదని ఆదేశించారు. రైతులు ఖరీదు చేసిన విత్తనాలకు ఎరువులకు విధిగా వ్యాపారస్తులు రశీదు అందజేయాలన్నారు. ప్రతి ఒక్క ఎరువుల షాపు యజమాని రికార్డులు మేయింటెన్ చేయాలని, ధరల పట్టికను ఏర్పాటు చేసి రోజువారి ధరలను, స్టాక్ వివరాలను బోర్డుపై అందుబాటులో ఉంచాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, రైతులను మోసం చేసిన వ్యాపారస్తులపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సకల శాస్త్రాలకు మూలాధారం గణితం

ఎంఈఓ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-మహబూబాబాద్

సకల శాస్త్రాలకు మూలాధారం గణితమని ఎంఈఓ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం తెలంగాణ గణిత ఫోరమ్ రాష్ట్ర శాఖ మేరకు మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం మండల స్థాయి గణిత పోటీలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహింఅరు. పరీక్ష అనంతరం బహుమతి ప్రధాన ముగింపు ఉత్సవానికి నట్టే రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఈఓ వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ సకల శాస్త్రాలకు మూలధారం గణితమని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని గణిత టాలెంట్ టెస్ట్ లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.కోట్యా, జిల్లా కోశాధికారి ఆర్.శ్రీధర్రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, జిల్లా అకాడమిక్ కన్వీనర్ కె.శ్రీవాణి, మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ కోశాధికారి జి.శ్రీనివాస్, ఎం.శ్రీనాథ్ ఎం.వెంకన్న ప్రసాద్లు పాల్గొన్నారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవంచేశారు. ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ బహుమతివి.విఘ్నేశ్ ద్వితీయ బహుమతి జి.శివకుమార్, తృతీయ ఎం.బేబీసుష్మ, తెలుగు మీడియం నుండి ప్రథమ బహుమతి జి.సంధ్య, ఎ.నగేష్, తృతీయ డి.సుశాంత్లు బహుమతులు అందుకున్నారు.

సంక్షేమ పథకాలపై కళాబృందంచే అవగాహన

నవతెలంగాణ-గార్ల:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడి ఒక సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం నియమించబడిన కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు మండల వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు పినిరెడ్డిగూడెం, పుల్లూరు గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక కళా బృందంచే కళాయాత్రను నిర్వహించారు. ప్రభుత్వం ఈసంవత్సర కాలంలో చేపట్టిన ప్రజా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు నూతన ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలు ఆట,పాటల ద్వారా ప్రజలకు వివరించారు. పల్లె పల్లెలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, పచ్చదనం-స్వచ్ఛదనం, పరిసరాల పరిశుభ్రత తదితర విషయాలు, కళలపై కళాకారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కళాకారులు కొమిరె వెంకన్న, గడ్డం రాజమౌళి, ఎంభరత్, కె.అనిల్, వంగూరి శ్రీనివాస్, పి.అశ్విని, కవితా, సింధూజ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంతాలను వేగవంతం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ మండలంలోని అమ్మాపురం, ఖానాపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందజేసే బస్తాలు పూర్తిగా చినిగి ఉండడంతో కాంతాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. మ్యాశ్చర్ వచ్చిన ధాన్యం కాంతాలు నిర్వహించి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. బస్తాలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో కాంటాల్లో ఆలస్యం అవుతుందని ఆరోపించారు. ప్రభుత్వం అందిస్తున్న బోనస్ను వెనువెంటనే రైతులకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. తడి తేమ శాతాలను మంచు కురిసిన తర్వాత మ్యాశ్చర్ రావడం లేదంటూ కొర్రీలు పెట్టడం సరికాదన్నారు. ప్రతి రైతు ధాన్యం పూర్తి స్థాయిలో ఎండిందని మంచు ప్రభావంతో మ్యాశ్చర్ రావడం లేదంటూ కాంటాలు ఆపకూడదని సూచించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పరదాలను అందుబాటులో ఉంచాలని కోరారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

తెలంగాణ పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చాలని కేసముద్రం మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు బోధన విరామ సమయంలో నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు వెళ్లి హక్కులను సాధించుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్, తెలంగాణ మెసేంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి, సీఆర్పీలు ఇస్సంపల్లి ఉదయ్, చీర మురళి, నేరెళ్ల పద్మ, బండారు స్వాతి, ఐఈఆర్పీలు వరయోగుల వెంకటరమణ, పత్తిపాక ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి చేయూత

రూ.25 వేలు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రంకు చెందిన నిరుపేద ముస్లిం యువతీ వివాహానికి ప్రముఖ వ్యాపారవేత్త ఓలం బుచ్చిలింగం-సువర్ణ దంపతులు రూ.25 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన మేస్త్రి ఎస్కే. నజీర్-కతీజ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహం ఈనెల 30న ఖమ్మం పట్టణానికి చెందిన నబీ సాహెబ్తో జరగనుంది. తండ్రి చనిపోయి నిరుపేద కుటుంబానికి చెందిన రిజ్వాన వివాహం చేయడానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ఓలం బుచ్చిలింగం-సువర్ణ దంపతులు రూ.25వేలను అందజేయడానికి ముందుకు వచ్చారు. ఓలం బుచ్చిలింగం 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఈమేరకు రిజ్వానాకు రూ.25 వేలతో పాటు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఓలం శ్రీనివాస్- రజిత దంపతులు, టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండి సంపత్ కుమార్, ఇస్లావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో గణితం చాలా అవసరం

ప్రధానోపాధ్యాయుడు కళాధర్

నవతెలంగాణ-పెద్దవంగర:

గణితం అత్యంత శక్తివంతమైన సాధనమని, మానవ నిత్య జీవితానికి గణితం చాలా అవసరమని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళాధర్, తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర కౌన్సిలర్ వెలిదె సురేష్ కుమార్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 22న శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో ఇంగ్లీష్ మీడియం నుండి ముఖేష్, అఫ్సర్, మేఘన, తెలుగు మీడియం నుండి శ్రీవల్లి, కృష్ణ, సిద్ధులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న జిల్లా స్థాయి గణిత పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సీహెచ్. రాజలింగం, కె.సైదమ్మ ప్రభాకర్, సదయ్య భాస్కర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

దళ కమాండర్ రమేష్ను కోర్టులో హాజరు పరచాలి

నవతెలంగాణ-గార్ల:

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్ను ఎల్లాపురంలో అరెస్టు చేసిన పోలీసులు ఆయనకు ఎలాంటి హాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని పీవైఎల్ గౌని భద్రయ్య అన్నారు. దళ కమాండర్ రమేష్ అరెస్ట్ను నిరసిస్తూ మద్దివంచ గ్రామంలో ఎన్డీ, పీవైఎల్ల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కడం, అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. పేద ప్రజల కోసం పోరాడుతున్న రమేష్ను వెంటనే కోర్టులో హాజరు పరిచి, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబురావు, పీడీఎస్యూ జిల్లా నాయకులు ఎం.మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

రమేష్ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఆలకుంట్ల సాయన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

కామ్రేడ్ పూణెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పనిచేస్తుందని తెలిపారు. ఆదివాసి కుటుంబంలో జన్మించిన రమేష్ అన్న పేద ప్రజల కోసం ఆదివాసిల కోసం పనిచేస్తున్న సమయంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఈ విషయాన్ని ఖండించాలన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



నవతెలంగాణ-పెద్దవంగర:

తెలంగాణ ఉద్యమకారులు దుంపల సమ్మయ్య, విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి లను బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్లు సన్మానించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణను సాధించుకున్నామన్నారు. రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ప్రారంభం

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ బంగ్లా పట్టణంలో కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ఆర్ట్ ఫోటోగ్రాఫర్ షేక్ ఫక్రుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈఇనిస్టిట్యూట్లో ఎంఎస్ ఆఫీస్, డీసీఎ, పీజీడీసీఎ, డీటీపీ, హాంవేర్ కోర్సులను అందించనున్నట్లు ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు సతీష్ తెలిపారు. ప్రతిపని టెక్నాలజీతో ముడిపడి ఉండడంతో ప్రతివారు టెక్నాలజీని అందిపుచుకోవాల్సిన ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఇనిస్టిట్యూట్ని ప్రారంభించామని తెలిపారు. ఈఆవకాశాన్ని మరిపెడ పరిసర ప్రాంత విద్యార్థులు, గృహిణిలు అందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

టిఆర్ఎస్ చేయాల్సింది దీక్ష దివాస్ కాదు.. కేసీఆర్ దివాలా దివాస్

బాలాజీనాయక్ డీసీసీ ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-నెల్లికుదురు

టిఆర్ఎస్ పార్టీ చేయాల్సింది దీక్ష దివాస్ కాదు కేసీఆర్ దివాలా దివాస్ అని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీనాయక్ ఎద్దేవా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్కే దక్కిందన్నారు. వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి తాగుబోతులను చేసింది కెసిఆర్ అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలుగా అభివద్ధి చేస్తున్న రాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి చేస్తుంటే అభివృద్ధి జరగకుండా కేటీఆర్, హరీష్రావులు అడ్డుపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక అన్ని రంగాలుగా పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వలేకనే లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని అలా మాట్లాడటం సరైందికాదన్నారు. టిఆర్ఎస్ నాయకులు దీక్షల పేరుతో ఇంకా తెలంగాణ ప్రజలను మభ్య పెట్టారని చూస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

పాఠశాల దశ నుండే విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరు కావాలి

నవతెలంగాణ-గార్ల:

పాఠశాల దశ నుండే ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలకు హాజరవుతూ పోటీ పరీక్షల పట్ల సంపూర్ణ అవగాహన ఏర్పరచు కోవాలని మండల విద్యాశాఖ అధికారి మంకిడి వీరభద్రరావు అన్నారు. తెలంగాణ గణిత ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు గణీత టాలెంట్ టెస్టును శుక్రవారం నిర్వహించారు. ఈటాలెంట్ టెస్ట్లో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకాగా పరీక్ష నిర్వహణ అనంతరం తెలుగు మీడియంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లూరుకు చెందిన ఎం.అనిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త పోచారంకు చెందిన బి.శ్రావణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లూరుకు చెందిన ఆర్.సంజన, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముల్కనూరు కు చెందిన సీహెచ్. సమత, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు గార్లకు చెందిన ఎ.వైష్ణవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలపురంకు చెందిన ఎం.సుచరిత, రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఆశ్రమ పాఠశాలకు చెందిన జి. సుప్రియా, బి.సింధు, బి. పావనిలు గెలుపొందగా విద్యార్థులకు ఎంఈవో ఎం.వీరభద్రం, ఎస్సై జీనత్కుమార్ల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై జీనత్ కుమార్, మండల అధ్యక్షులు సురేందర్రెడ్డి, హెచ్ఎంలు నాగేశ్వరరావు, ఎం.రామచంద్రు, ఎం.శివ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

డీఎస్పీ తిరుపతిరావు

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్స్టేషన్ను శుక్రవారం మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్.తిరుపతిరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల పని తీరు, పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే పిర్యాదుల పట్ల మర్యాదగా వుంటూ వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ సిబ్బంది యొక్క ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సీఐ రవి కుమార్, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.